RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:41 THURSDAY,JULY 9,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :41 గురువారం, జూలై 9, 2026, పేజీలు -12 వెల :5/-


CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## మళ్లీ స్టార్ట్.. ఇరాన్‌తో యుద్ధంపై డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన.. ఏమన్నారంటే..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: పశ్చిమాసియాలో మరోసారి యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇటీవలే ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన శాంతి ఒప్పందంపై తాజాగా డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌తో కుదుర్చుకున్న శాంతి ఒప్పందం గడువు ముగిసిపోయిందని బాంబు పేల్చాడు. టర్కీలో జరిగిన నాటో సదస్సు వేదికగా డోనాల్డ్ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారుగత 3 వారాల క్రితం ఇరాన్‌తో కుదుర్చుకున్న శాంతి ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన **మిగతా2లో**

# ఇండోనేషియా నుంచి మోదీకి ఐదు యుద్ధ విమానాల ఎస్కార్ట్



-మోదీకి ఇండోనేషియా మరో అరుదైన గౌరవం.. వీడ్కోలులోనూ వెంట వచ్చిన యుద్ధ విమానాలు
-3 రోజుల పర్యటన ముగించుకుని ఆస్ట్రేలియాకు బయలుదేరిన ప్రధాని
-విమానాశ్రయంలో అధ్యక్షుడు ప్రబోవో స్వయంగా వీడ్కోలు
-రక్షణ, సాంకేతిక రంగాల్లో కొత్త సహకారానికి మార్గం
-ఇండోనేషియా మోదీ కృతజ్ఞతలు

తెలంగాణ పత్రిక : మూడు రోజుల అధికారిక పర్యటన ముగించుకుని ఇండోనేషియా నుంచి ఆస్ట్రేలియాకు బయలుదేరిన ప్రధాని నరేంద్ర మోదీకి ఆ దేశం నుంచి అరుదైన గౌరవం దక్కింది. మోదీ ప్రయాణిస్తున్న ప్రత్యేక విమానానికి ఇండోనేషియా వైమానిక దళానికి చెందిన ఐదు యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా వెళ్లాయి. రెండు దేశాల మధ్య బలపడుతున్న సంబంధాలకు ఇది ప్రతీకగా నిలిచింది. ఇండోనేషియా గగనతలంలో మోదీ విమానంతో పాటు యుద్ధ విమానాలు సమాంతరంగా ప్రయాణించిన దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మోదీ **మిగతా2లో**

# తెలంగాణలో పెట్టుబడులకు కెనడా ఆసక్తి.. సీఎం రేవంత్‌తో హైకమిషనర్ భేటీ



ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు గ్రీన్ గ్రోత్ ఎకనమిక్ సమ్మిట్ నిర్వహిస్తున్న మెరీడియన్ కలెక్టివ్ ప్రతినిధులు రిత్వికా భట్టాచార్య , ఉమా భట్టాచార్య, లోక్‌సభ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక : కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ బృందం కెనడాలో పర్యటించాలని ప్రతినిధులు ఆహ్వానం**మిగతా2లో**

## తెలంగాణలో రూ.300 కోట్ల గోద్రేజ్ ఆయిల్ పామ్ ప్రాజెక్ట్..

ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి తో గోద్రేజ్ గ్రూపు సంస్థల కార్పొరేట్ అఫేర్స్ ప్రెసిడెంట్ రాకేష్ స్వామి, ఆగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగత నియోగి భేటీ



# 'కొత్త కేటాయింపు కాదు'

## తాడిచర్ల కోల్ బ్లాక్ కేటాయింపుపై భట్టి క్లారిటీ



తెలంగాణ పత్రిక : సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ -2 కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టి వేరేలా చిత్రీకరించడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 2013 సెప్టెంబర్ 16న ఈ కోల్ బ్లాక్‌ను ఆనాటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని గుర్తు చేశారు. ఇప్పుడు కొత్తగా కోల్ బ్లాక్ కేటాయించినట్లు చెప్పడం ఏంటి అని ప్రశ్నించారు. మైనింగ్ లీజుకు దరఖాస్తు చేస్తే ఇన్నాళ్లూ పెండింగ్‌లో పెట్టారని.. ఎమ్ఎమ్‌బీఆం యాక్ట్ రాకముందే ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించారని తెలిపారు. కేంద్ర మంత్రులను కలిసి చరిత్ర మొత్తం వివరించామని భట్టి అన్నారు. రాష్ట్రం నుంచి కొట్లాడి ఈ మైనింగ్ లీజుకు తెచ్చుకున్నామన్నారు. ట్రైబల్ ఏరియాలో ట్రైబల్స్ లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే పని చేయాలని.. ప్రైవేట్ కంపెనీలు పని చేయడానికి అవకాశం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా**2లో**



# రైతులకు శుభవార్త..

## రెండెకరాలకు ఒకేసారి యూరియా

### సులభతరం చేసిన వ్యవసాయ శాఖ.. యాప్‌లో కీలక మార్పులు

హైదరాబాద్, జులై 8: ఈ వానాకాలం సీజన్‌లో 45 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం సిద్దిపేట: యూరియా కోసం రైతులు తెల్లవారుజాము నుంచే ఆగ్రోస్ కేంద్రాలు, సహకార సంఘాలు, ఎరువుల దుకాణాల ముందు గంటల తరబడి బారులు తీరాల్సిన అవసరం ఇక ఉండదు. రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, యూరియా పంపిణీ వ్యవస్థను ప్రభుత్వం మరింత సులభతరం చేసింది. గత యాసంగిలో ప్రవేశపెట్టిన యాప్ ద్వారా బుకిం గ్ విధానంలో వ్యవసాయ శాఖ అధికారులు మార్పులు చేశారు. ఈ నిబంధనలు తక్షణమే అమల్లోకి వచ్చాయని అధికారులు తెలిపారు.

నిల్వలుసిద్ధం: ఈ వానాకాలం సీజన్‌లో సిద్దిపేట జిల్లాలో 5.50 లక్షల ఎకరాల్లో పంటలు సాగు కానున్నాయని అంచనా. దీనికి గాను 45,933 మెట్రిక్ టన్నుల-**మిగతా2లో**




## తెలంగాణలో కేంద్రమంత్రి జేపీ నడ్డా పర్యటన

తెలంగాణ పత్రిక : కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా గురువారం తెలంగాణలో పర్యటించనున్నారు. పలు కార్యక్రమాలకు ఆయన హాజరుకానున్నారు. ఈ మేరకు నడ్డా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఉదయం 10:55 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు బీబీనగర్ **2లో**




## ఢిల్లీ నుంచి సిలిగురికి 6 గంటల్లో

### సిలిగురికి 6 గంటల్లో.. పట్టాలెక్కిన బుల్లెట్ రైల్ ప్లాన్

తెలంగాణ పత్రిక : దేశంలో హైస్పీడ్ రైల్వే విస్తరణకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేస్తోంది. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకు తోడు ఢిల్లీ కేంద్రంగా నాలుగు కొత్త హైస్పీడ్ రైలు కారిడార్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. **మిగతా2లో**

# నిరంజన్ మృతి కలచివేసింది



తెలంగాణ పత్రిక : హనుమకొండకు చెందిన తన అభిమాని నిరంజన్ మృతిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'నిరంజన్ ఇక లేడనే వార్త నా హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది' అంటూ పవన్ కల్యాణ్ సంతాపం వ్యక్తం చేశారు. చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. అలాగే నిరంజన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, **మిగతా2లో**

## ధరణి అక్రమాలపై సిట్ దర్యాప్తు..

### 2020 నుంచి భూ లావాదేవీలన్నీ పరిశీలన




తెలంగాణ పత్రిక ప్రతినిధి: ధరణి అక్రమాలపై ఇప్పటివరకు జరిగిన విచారణ వివరాలను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అధికారులు సమర్పించినట్లు సమాచారం. 2

# రైతు డెస్కం ఏర్పాటులో ట్విస్ట్! 2



## భారత్‌ను ఇస్లామిక్ దేశంగా మార్చడమే లక్ష్యంగా 'అల్-మాలిక్ ఇస్లామిక్ యూత్' ఏర్పాటు 2

-విజయవాడలో ఎన్ఐఏ మెగా దాడులు: ఐసిస్, అల్ ఖైదా టెర్రర్ నెట్‌వర్క్ గుట్టురట్టు!
-వించిపేట పరిసర ప్రాంతాల్లో ఎన్ఐఏ విస్తృత సోదాలు
-విదేశీ హ్యాండ్లర్ అల్-హకీమ్ షుకూర్ ఆదేశాలతో ఐసిస్, అల్ ఖైదా నెట్‌వర్క్ విస్తరణ

# తెలంగాణలో పెట్టుబడులకు కెనడా ఆసక్తి...

కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ బృందం కెనడాలో పర్యటించాలని ప్రతినిధులు ఆహ్వానం పలికారు. తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు కెనడా కంపెనీలకు సీఎం ఆహ్వానం పలికారు. తెలంగాణలో పెట్టుబడులు పెంచేందుకు కెనడా ప్రతినిధులు ఆసక్తి చూపించారు. మూసీ రివర్‌ఫ్రంట్, మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీపై కీలక చర్చలు జరిపారు. హరిత ఆర్థిక వ్యవస్థ, సౌర విద్యుత్ రంగాల్లో కెనడా సహకారం కోరారు సీఎం. హైదరాబాద్‌లో కెనడా యూనివర్సిటీల మల్టీ-క్యాంపస్ ఏర్పాటు ప్రతిపాదన చేశారు. ఐటీ, లైఫ్ సైన్సెస్, డిఫెన్స్, ఏరోస్పేస్‌లో తెలంగాణ పురోగతిని వివరించారు. తెలంగాణపై కెనడా కంపెనీల విశ్వాసం పెరుగుతోందని క్రిస్ కూటర్ తెలిపారు. ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణను హైకమిషనర్ ప్రశంసించారు. ఇంధనం, పట్టణాభివృద్ధి, డిఫెన్స్ రంగాల్లో కెనడా ట్రేడ్ డెలిగేషన్ త్వరలో తెలంగాణకు రానుందని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని కెనడా ప్రతినిధులు హామీ ఇచ్చారు.

# తెలంగాణలో రూ.300 కోట్ల గోద్రేజ్ ఆయిల్ పామ్ ప్రాజెక్ట్..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్( కార్పొరేట్ వ్యవహారాలు) రాకేశ్‌స్వామి, గోద్రేజ్ అగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగతో నియోగి బుధవారం కలిశారు. గోద్రేజ్ ఆగ్రోవెట్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపైన ముఖ్యమంత్రికి నివేదిక అందజేశారు రాకేశ్ స్వామి. తెలంగాణలోనే మొట్టమొదటి ప్రైవేట్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపైన సీఎం చర్చించారు. ఖమ్మం జిల్లాలో రూ.300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి లభించనుంది. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, నర్సరీ, ఆర్ అండ్ డీ కేంద్రం, సీడ్ గార్డెన్ ఏర్పాటు కోసం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో 113.5 ఎకరాల భూమిని గోద్రేజ్ ఆగ్రోవెట్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. సీడ్ గార్డెన్ కోసం అదనంగా 35 నుంచి 40 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్నిఈ సంస్థ కోరింది. ప్రాసెసింగ్ మిల్ కోసం రోడ్డును విస్తరించాలని ముఖ్యమంత్రిని ఈ సంస్థ ప్రతినిధులు కోరారు. టీజీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# ఢిల్లీ నుంచి సిలిగురికి 6 గంటల్లో.. పట్టాలెక్కిన బుల్లెట్ రైల్ ప్లాన్

వీటిలో ఢిల్లీ-వారణాసి-సిలిగురి కారిడార్ అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌గా పట్టాలెక్కుతోంది. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించిన ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లలో ఒకటిగా, దేశంలోనే అత్యంత పొడవైన బుల్లెట్ రైలు మార్గంగా రూపుదిద్దుకోనుంది. ఈ ప్రాధాన్య కారిడార్లకు సుమారు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి అవసరమవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ ప్రతిపాదిత కారిడార్ సుమారు 1,705 కిలోమీటర్ల పొడవు ఉండగా.. ప్రస్తుతం దాదాపు 20 గంటల సమయం పట్టే ఢిల్లీ-సిలిగురి ప్రయాణాన్ని కేవలం 6 గంటల్లో పూర్తిచేసే దిశగా ప్లాన్ చేస్తున్నారు అధికారులు. ఈ మార్గంలో ఢిల్లీ, నొయిడా, ఆగ్రా, లఖ్‌నవూ, వారణాసి, బక్సర్, పాట్నా, బేగుసరాయ్, ఖగారియా, కటిహార్, సిలిగురి వంటి ప్రధాన నగరాలు అనుసంధానంకాను న్నాయి. భవిష్యత్తులో ఈ మార్గాన్ని గువాహటి వరకు విస్తరించే అవకాశాన్ని కూడా అధికారులు పరిశీలిస్తు న్నారు.ఈ ప్రాజెక్టులో గంటకు గరిష్ఠంగా 320 కిలోమీటర్ల వేగంతో బుల్లెట్ రైళ్లు నడిచేలా అధికా రులు ప్లాన్ చేశారు. ప్రస్తుతం రైల్వే శాఖ సర్వేలు, సాధ్యాసాధ్యాల అధ్యయనాలు నిర్వహి స్తుండగా, ఢిల్లీ-వారణాసి హైస్పీడ్ కారిడా ర్‌కు సంబంధించిన సివిల్ నిర్మాణాల డిజైన్ కన్సల్టెన్సీ కోసం నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్(NHSRCL) టెండర్లనూ ఆహ్వానిం చింది. మరో వైపు.. ఢిల్లీ-జైపూర్-ఉదయ్‌పూర్-అహ్మదాబా ద్, ఢిల్లీ-అమృత్‌సర్-జమ్మూ కారిడార్లు కూడా ప్రతిపాదనల్లో ఉన్నాయి. ఇవి అమల్లోకి వస్తే ఉత్తర, పశ్చిమ, తూర్పు భారత ప్రాంతాల మధ్య వేగవంతమైన రైలు అనుసంధానం ఏర్పడుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే.. ఢిల్లీ కేంద్రం గా ప్రతిపాదించిన ఈ నాలుగు బుల్లెట్ రైలు మార్గాల్లో ఏదీ ఇంకా నిర్మాణ దశలోకి చేరలేదు. సర్వేలు, మార్గ నిర్ధారణ, డీపీఆర్‌లు, ఆర్థిక అనుమతులు వంటి ప్రక్రియలు కొనసాగుతున్నాయి. మరోవైపు ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు తొలి దశను 2027లో, పూర్తి కారిడార్‌ను 2029 నాటికి అందుబాటులోకి తీసుకురావాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.

# ఇండోనేషియా నుంచి మోదీకి ఐదు యుద్ధ విమానాల ఎస్కార్ట్

మోదీ జకార్తాకు చేరుకున్న సమయంలోనూ ఆయన విమానానికి ఇండోనేషియా ఫైటర్ జెట్లు ఎస్కార్ట్‌గా వచ్చి స్వాగతం పలికాయి. పర్యటన ముగిసిన తర్వాత ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియా ంటో స్వయంగా విమానాశ్రయానికి వచ్చి మోదీకి వీడ్కోలు పలికారు. విమానంలోకి ఎక్కే ముందు ఇద్దరు నాయకులు ఆత్మీయంగా ఆలింగనం చేసుకు న్నారు. ఈ పర్యటనతో భారత్, ఇండోనేషియా మధ్య పలు కీలక రంగాల్లో సహకారానికి కొత్త అవకాశాలు ఏర్పడ్డాయని ప్రధాని మోదీ తెలిపారు. రక్షణ, భద్రత, సముద్ర సహకారం, కృత్రిమ మేధ, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కలిసి పనిచేసే దిశగా కీలక అడుగులు పడ్డాయని పేర్కొన్నారు. తనకు ఆత్మీయ స్వాగతం పలికిన ఇండోనేషియా ప్రజలకు, అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోకు మోదీ కృతజ్ఞత లు తెలిపారు. ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఆయన చూపిన వ్యక్తిగత చొరవను ప్రత్యేకంగా అభినందించారు.

# రైతులకు శుభవార్త.. రెండెకరాలకు ఒకేసారి యూరియా!

ఈ వానాకాలం సీజన్‌లో సిద్దిపేట జిల్లాలో 5.50 లక్షల ఎకరాల్లో పంటలు సాగు కానున్నాయని అంచనా. దీనికి గాను 45,933 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని గుర్తించారు. ప్రస్తుతం జిల్లాలో 9 వేల మెట్రిక్ టన్నుల స్టాక్ అందుబాటులో ఉంది. ఇప్పటి వరకు ఈ సీజన్‌లో యాప్ ద్వారా 2,52,960 బస్తాల యూరియాను రైతులు కొనుగోలు చేశారు.

**కొత్త విధానం ఇలా...**

రైతుల భూవిస్తీర్ణాన్ని బట్టి యూరియా బుకింగ్ చేసుకునేలా దశలవారీ విధానాన్ని అమలు చేస్తున్నారు గతంలో మూడు విడతలుగా (15 రోజుల వ్యవధిలో) బుకింగ్ చేసుకోవాల్సి వచ్చేది. ఇకపై రెండెకరాల పట్టా ఉన్న రైతులు ఒకేసారి బుకింగ్ చేసుకొని యూరియా తీసుకోవచ్చు. 2ఎకరాల నుంచి 5 ఎకరాలు ఉన్న వారు తమ బుకింగ్‌ను రెండు విడతలుగా చేసుకోవాలి. ఐదు ఎకరాలు, ఆపైన ఉన్న వారు మూడు విడతలుగా బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఒక బుకింగ్‌కు, మరో బుకింగ్‌కు మధ్య 20 రోజుల సమయం ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ మార్పుల వల్ల రైతులకు యూరియా సకాలంలో అందడమే కాకుండా, సాగు ప్రణాళికలు రూపొందించుకోవడానికి వీలు కలుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి పేర్కొన్నారు.

# రైతు డిస్కం ఏర్పాటులో ట్విస్ట్..!

రైతు డిస్కం ఏర్పాటు ప్రక్రియలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారికి మాతృసంస్థ అయిన దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) నుంచి అవసరమైన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌వోసీ) నిరాకరించడం తీవ్ర చర్చకు దారితీసింది. ప్రభుత్వం ఆదేశాల మేరకు టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ అనిల్ కుమార్ ఈ ఏడాది మార్చి 1 నుంచి రైతు డిస్కం ఏర్పాటుకు సంబంధించి పూర్తిస్థాయిలో పనిచే స్తున్నారు. కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసీఏ) వద్ద కంపెనీ నమోదు, అవసరమైన కార్పొరేట్ వ్యవహారాలు, తెలంగాణ విద్యుత్ నియం త్రణ కమిషన్ (టీజీఈఆర్సీ)లో పంపిణీ లైసెన్స్ దర ఖాస్తు తయారీ, సమర్పణ, కంపెనీ రిజిస్ట్రేషన్ చేసే కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో తనకు ఎన్‌వోసీని మంజూరు చేయాలని అనిల్ కుమార్ చేసిన విజ్ఞప్తిని టీజీఎస్పీడీసీఎల్ తిరస్కరిస్తూ రెండురోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. అనిల్ కుమార్‌కు ఎన్‌వోసీ జారీ చేయకపోతే రైతు డిస్కం ఏర్పాటులో మరింత జాప్యం నెలకొనే అవకాశాలుం టాయని విద్యుత్‌రంగ వర్గాలు అభిప్రాయపడు తున్నాయి.

**కొత్త నియామకాల్లేవ్.. క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత**

విద్యుత్ సంస్థల్లో కొన్నేళ్లుగా కొత్త నియామకాలు లేకపోవడంతో క్షేత్ర స్థాయిలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ఎస్పీడీసీఎల్‌లో సెక్షన్ స్థాయిలో ఏఈలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. ఈ నేపథ్యంలో దక్షిణ డిస్కం నుంచి పెద్ద సంఖ్యలో సిబ్బందిని రైతుడిస్కంకు డిప్యూటేషన్‌పై బదిలీ చేస్తే మరిన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఒటాయని పలు కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# మళ్లీ స్టార్ట్.. ఇరాన్‌తో యుద్ధంపై డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన.. ఏమన్నారంట..!

పశ్చిమాసియాలో మరోసారి యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇటీవలే ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన శాంతి ఒప్పందంపై తాజాగా డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌తో కుదుర్చుకున్న శాంతి ఒప్పదం గడువు ముగిసిపోయిందని బాంబు పేల్చాడు. టర్కీలో జరిగిన నాటో సదస్సు వేదికగా డోనాల్డ్ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారుగత 3 వారాల క్రితం ఇరాన్‌తో కుదుర్చుకున్న శాంతి ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం గడువు ముగిలిపోయిందన్నారు. హోర్ముజ్ జలసంధిలో మూడు వాణిజ్య నౌకలపై జరిగిన దాడులకు ప్రతికారంగా ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై అమెరికా దాడులు చేసిన కొన్ని గంటలకే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. బుధవారం టర్కీలో జరిగిన నాటో సదస్సులో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.అయితే ఇటీవల రెండు దేశాల మధ్య కుదిరిన శాంతి ఒప్పందం గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. దానికి సమాధానం ఇస్తూ డోనాల్డ్ ట్రంప్ ఇలా అన్నారు. తన దృష్టిలో ఆ వీశీఖ ముగిసిపోయిందని.. ఇకపై వారితో లావాదేవీలు జరపడం తనకు ఇష్టం లేదని ట్రంప్ అన్నారు. వారు నకిలీలు,మానసిక రోగులు, వారు హింసాత్మక స్వభావం ఉన్నవారు. ఒకవేళ వారి దగ్గర అణ్వాయుధం ఉంటే, వారు ఖచ్చితంగా దాన్ని వాడేస్తారు అని ట్రంప్ అన్నారు. అయితే ట్రంప్ ఈ ప్రటకన చేసిన కాసేపటికే అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు 3శాతం పెరిగినట్టు తెలుస్తోంది. అయితే, ఇరుపక్షాల చర్చల ప్రతినిధులు సంప్రదింపులు కొనసాగించవచ్చని.. ఆ చర్చల వల్ల జరిగేదేమి లేదని.. అదంతా టైం వేస్ట్ యవ్వారమని ట్రంప్ కొట్టిపారేశారు. అలాంటి పిచ్చివాళ్లతో మాట్లాడటం వల్ల వచ్చే లాభం ఏమీ లేదని నొక్కి చెప్పారు. అటు ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ కూడా గతంలో ఇలాంటి ధోరణినే అవలంబించింది. అమెరికా చర్యల వల్ల యుద్ధాన్ని ముగించే ఒప్పందంలోని ప్రాథమిక అంశాలు నిరుపయోగం అయ్యాయని పేర్కొంది.

# టీవీ షోలో అవకాశం పేరుతో.. మహిళపై అత్యాచారం

హైదరాబాద్‌లో అమానుష ఘటన చోటుచేసుకుంది. టెలివిజన్ షోలో పాల్గొనే అవకాశం కల్పిస్తామని నమ్మబలికిన ఇద్దరు వ్యక్తులు ఓ మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. సికింద్రాబాద్‌లోని రాణిగ ంజ్‌లో మంగళవారం జరిగిన ఈ ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన 43 ఏళ్ల బాధితురాలు, వరకట్న వేధింపులు మరియు కుటుంబ కలహాల కారణంగా గత రెండేళ్లుగా భర్తకు దూరంగా ఉంటూ, తన ఏడేళ్ల కుమారుడితో కలిసి జీవిస్తున్నారు. తన కుటుంబ సమస్యలను పరిష్కరించేందుకు ఒక టెలివిజన్ కార్యక్రమంలో పాల్గొనాలని ఉద్దేశంతో ఆమె హైదరాబా ద్‌కు వచ్చారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఉండగా ఓ వ్యక్తి ఆమెను పరిచయం చేసుకుని, టీవీ షో నిర్వాహకులతో తనకు పరిచయాలు ఉన్నాయని నమ్మబలికాడు. అనంతరం ఆమెను రాణిగంజ్‌లోని హైదర్ కాంప్లెక్స్‌లో ఉన్న ఒక నిర్మానుష్య భవనంలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత మరో వ్యక్తి కూడా అక్కడికి చేరుకుని ఆమెపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. అనంతరం ఆమె నేరుగా మహంకాళి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## ‘కొత్త కేటాయింపు కాదు’.. తాడిచర్ల కోల్ బ్లాక్ కేటాయింపుపై భట్టి క్లారిటీ

కేంద్ర మంత్రులను కలిసి చరిత్ర మొత్తం వివరించామని భట్టి అన్నారు. రాష్ట్రం నుంచి కొట్లాడి ఈ మైనింగ్ లీజుకు తెచ్చుకున్నామన్నారు. ట్రైబల్ ఏరియాలో ట్రైబల్స్ లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే పని చేయాలని.. ప్రైవేట్ కంపెనీలు పని చేయడానికి అవకాశం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లి బ్లాక్ 3, కోయగూడెం బ్లాక్3కు టెండర్ వేశారని అన్నారు. బీఆర్ఎస్ బినామీలు ఆక్షన్‌లో పాల్గొని వాటిని దక్కించుకున్నారన్నారు. ఇన్నాళ్లు సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ లీజుకు ఇవ్వకపోవడం వల్ల వేల కోట్ల నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. గోదావరి పరిసరాల్లోని కోల్ బ్లాక్స్ అన్నింటినీ సింగరేణికి కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

# నిరంజన్ మృతి కలచివేసింది

కాగా, ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ కోరిక మేరకు గత నెల 17న పవన్ కల్యాణ్ హనుమకొండలోని అతని ఇంటికి వెళ్లి పరామర్శించిన విషయం తెలిసిందే. అయితే మంగళవారం అర్ధరాత్రి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిరంజన్ తుదిశ్వాస విడిచాడు. ఈ విషాద ఘటనపై పవన్ కల్యాణ్ ఎక్స్ (ఙ) వేదికగా స్పందిస్తూ.. తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. చిన్నారితో గడిపిన క్షణాలను ఆయన గుర్తు చేసుకున్నారు.

## భారత్‌ను ఇస్లామిక్ దేశంగా మార్చడమే లక్ష్యంగా ‘అల్-మాలిక్ ఇస్లామిక్ యూత్’ ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్‌లో ఉగ్రవాద ముఠా లింకుల కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బుధవారం ఉదయం నుండి ముమ్మర సోదాలు నిర్వహిస్తోంది. విజయవాడలోని వించిపేట ప్రాంతంలో నిందితుల ఇళ్లు, వారు నివసించిన స్థావరాలపై ఎన్ఐఏ అధికారులు ఏకకాలంలో దాడులు చేపట్టారు. ఇటీవల విజయవాడ టు టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ఎన్ఐఏకు బదిలీ అయిన ఈ కేసు విచారణలో భాగంగా, నిందితులకు ఇతర వ్యక్తులు లేదా అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో ఉన్న సంబంధాలను వెలికితీసేందుకు ఈ తనిఖీలు జరుగుతున్నాయి. అంతకుముందు, ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై నిఘా ఉంచి ఈ ముఠా కార్యకలాపాలను కనిపెట్టి, నెట్‌వర్క్‌ను ఛేదించింది. ఈ కేసులో ఇప్పటివరకు విజయవాడకు చెందిన మహ్మద్ రహ్మతుల్లా షరీఫ్ (23), ఎండీ డానిష్ (27), మీర్జా సోహైల్ బేగ్ (23)లతో పాటు హైదరాబాద్‌కు చెందిన సయీదా బేగం (38), కర్ణాటక బళ్లారికి చెందిన అబ్దుల్ సలాంలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు ఎఫ్ఐఆర్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, ఢిల్లీ, రాజస్థాన్, కర్ణాటక, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ వంటి పలు రాష్ట్రాలకు చెందిన మొత్తం 12 మంది నిందితుల పేర్లు ఉన్నాయి. వీరంతా ‘అల్-మాలిక్ ఇస్లామిక్ యూత్’ అనే గ్రూపుగా ఏర్పడి, విదేశీ హ్యాండ్లర్ అల్-హకీమ్ షకూర్ నిర్దేశకత్వంలో ఐసిస్, అల్-ఖైదా నెట్‌వర్క్‌ను భారత్‌లో విస్తరించడానికి పనిచేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది.

**దిగ్భ్రాంతికరమైన కుట్ర కోణాలు**

ఎన్ఐఏ అధికారుల విచారణలో నిందితులు తమ దేశద్రోహ ప్రణాళికలను అంగీకరించారు. భారత్‌ను ఇస్లామిక్ దేశంగా మార్చడం, భారత జాతీయ జెండా స్థానంలో ఐసిస్ జెండాను ఎగురవేయడం, ‘గజ్వా-ఎ-హింద్’ కోసం పనిచేయడమే తమ ముఖ్య లక్ష్యాలని వారు వెల్లడించారు. ఇందుకోసం ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ వేదికగా ‘దీజుచీశ జూవీ’ అనే రహస్య గ్రూపులను క్రియేట్ చేశారు. ఇందులో కొంతమంది పాకిస్థానీయులు కూడా సభ్యులుగా ఉన్నట్లు గుర్తించారు. ఈ గ్రూపుల ద్వారా జిహాద్ కోసం ప్రాణాలర్పించడానికి సిద్ధంగా ఉన్న యువతను చేర్చుకుని, వారిని ఆత్మాహుతి దాడులకు ప్రేరేపించేవారు.

## తెలంగాణలో కేంద్రమంత్రి జేపీ నడ్డా పర్యటన..

పలు కార్యక్రమాలకు ఆయన హాజరుకానున్నారు. ఈ మేరకు నడ్డా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఉదయం 10:55 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు బీబీనగర్ ఎయిమ్స్‌కు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు ఎయిమ్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. 2:45 నుంచి బీబీనగర్ ఎయిమ్స్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి బయల్దేరనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లనున్నారు. రేపు మధ్యాహ్నం 3:30 నుంచి 5 గంటల వరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో నడ్డా కీలక సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 5:10 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి తాజ్ డెక్కన్‌కు వెళ్లనున్నారు. సాయంత్రం 5:30 నుంచి 7 గంటల వరకు తాజ్ డెక్కన్‌లో మేధావులతో సమావేశం కానున్నారు. తాజ్ డెక్కన్ నుంచి 7:10 నిమిషాలకు బయలుదేరి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌నకు వెళ్లనున్నారు. రాత్రి 9 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీకి జేపీ నడ్డా వెళ్లనున్నారు.

# ప్రజల బాగు కోసం ప్రతి క్షణం పరితపించిన నాయకుడు

-పేదల గుండె చప్పుడు జనం గుండెల్లో సంక్షేమ శ్రామికుడు.
-రైతు ముఖంలో చిరునవ్వు చూడటమే ధ్యేయంగా జీవించిన రైతు బాంధవుడు,
-జలయజ్ఞం రూపశిల్పి వైఎస్సార్
-ప్రభుత్వ విప్, పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





పెద్దపల్లి జూలై (08): (తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహం సుల్తానాబాద్ మున్సిపల్ మొదటి వార్డు సుగ్లాంపల్లిలో స్థానిక ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ,అందరిని ఆప్యాయంగా పలకరించే నిరుపేదల పెన్నిధి, రైతు బాంధవుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి మనకు దూరమైపోయి 15 ఏళ్లు గడిచాయి. ప్రజల బాగు కోసం ప్రతి క్షణం పరితపించిన నాయకుడు వైయస్ఆర్. ఆ ప్రజల సంక్షేమం కోసం వారి వద్దకు వెళ్తూ సెప్టెంబర్2, 2009న మన కళ్ల ముందు నుంచి దూరమయ్యారు. కోట్లాది మందిని కన్నీటి సంద్రంలోకి నెట్టి తాను కానరాని లోకాలకు చేరుకున్నారు. మన మధ్యన ఆయన భౌతికంగా లేకపోయినా.. ఆయన జ్ఞాపకాలు నిలిచే ఉన్నాయి. వైయస్ఆర్ అమలు చేసిన ఎన్నెన్నో పథకాలతో బడుగు, బలహీన వర్గాల్లోని ప్రతి కుటుంబమూ లబ్ధి పొందాయి. కర్షకుడు, కార్మికుడు, విద్యార్థి, వికలాంగుడు, మహిళ, నేతన్న, వృద్ధాప్య.. ఇలా అన్ని వర్గాలకు ఆయన చేసిన సేవలు అజరామరం. 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' ద్వారా ఆ మహానేత వైయస్ఆర్ ఎందరికో పునర్జన్మ ఇచ్చారు. ఆ మహామనీషి శ్రీకారం చుట్టిన పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి వ్యక్తి ఆయనను నిత్యం స్మరించుకుంటూనే ఉన్నాడు. ఉచిత విద్యుత్ మొదలు జలయజ్ఞం వరకూ నిరంతరం రైతుల కోసం తపిస్తూ.. దండగన్న వ్యవసాయాన్ని పండగలా మార్చిన ఘనత ఆయనదే. పరిపాలనలో మానవత్వాన్ని జోడించి నవయుగానికి నాంది పలికిన మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి.చిరస్థాయిలో నిలిచిపోయారని ఇవి కేవలం పథకాలు, అభివృద్ధి పనులు మాత్రమే కాదని దూరదృష్టికి, ప్రజా సంక్షేమ పాలనకు చిరస్మరణీయ చిహ్నాలన్నారు.ఆయన జయంతి సందర్భంగా ఆ మహానేతకు నా ఘన నివాళులు తెలుపుతూ ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య చర్యలు, డ్రై డే కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 8



వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.బుధవారం జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డును సందర్శించిన జిల్లా కలెక్టర్ పారిశుద్ధ్య నిర్వహణ, డ్రై డే కార్యక్రమాలు, యాంటీ లార్వా చర్యలు, ఫీవర్ సర్వేలు, దోమల నివారణ చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పలు వార్డుల ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి చేపడుతున్న చర్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను పూర్తిగా అదుపులోకి తీసుకురావాలంటే ప్రతి ఇంటిని పరిశీలించడం అత్యంత అవసరమన్నారు.ఇళ్లలో పాత టైర్లు,కూలర్లు,పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, ఖాళీ సీసాలు, నీరు నిల్వ ఉండే పాత్రలు వంటి వాటిని గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. దోమల లార్వా పెరిగే ప్రాంతాల్లో యాంటీ లార్వా స్ప్రేలు,ఆయిల్ బాల్స్ వినియోగించాలని సూచించారు.ప్రతి రోజు డ్రై డే కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఫీవర్ సర్వేలను నిరంతరం కొనసాగిస్తూ జ్వర లక్షణాలు ఉన్న వారిని వెంటనే పరీక్షలకు పంపించాలని తెలిపారు.ఫీల్డ్ స్థాయిలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులనే నివేదికలుగా సమర్పించాలని, తప్పుడు సమాచారం ఇవ్వకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.దప్రజల్లో పరిశుభ్రతపై మరింత అవగాహన కల్పించాలని,మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం సీజనల్ వ్యాధులను దూరం చేద్దాం అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేరేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. చెత్త సేకరణ వాహనాలు, మైకింగ్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.అలాగే వీధి ఆహార విక్రేతల వద్ద పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్షా కిట్లు, వైద్య సామగ్రి తగినంత అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

-జిల్లా ఎమ్మార్పీఎస్ సహాయ కార్యదర్శి పోచిరాం ఆధ్వర్యంలో.





కోటగిరి తెలంగాణ పత్రిక జులై 8.

కోటగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ 32వ. ఆవిర్భవ దినోత్సవ వేడుకలు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సోంపూర్ పోచిరాం మండల అధ్యక్షుడు దినేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఒకరిని ఒకరు స్వీట్లు తినిపించుకొని కేక్ ను పంచిపెట్టారు. ఈ సందర్భంగా పోచిరా మాట్లాడుతూ.... ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవం నాడే ఆయన జన్మదిన వేడుకలు జరుపుకోవడం మాదిగ కులస్తులందరికీ ఆనందంగా ఉందన్నారు. మాదిగల మహాత్ముడు సబండ కులాల ఆశాజ్యోతి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ, రాష్ట్రంలోని మాదిగ కులస్తుల కోసం ఉదయించిన సూర్యుడు ఎస్సీ వర్గీకరణ సాధన కోసం పాటుపడిన మహా గొప్ప నాయకుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండలాల మాదిగ కులస్తుల తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని దేవున్ని ప్రార్థిస్తున్నామన్నారు. జిల్లాలోని మాదిగ యువకులందరూ పై చదువులు చదివి ఉద్యోగం సాధించే దిశగా అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంటరానితనంగా మాదిగలకు చిన్న చూపు చూసిన అగ్రకులాల వ్యక్తులకు మాదిగ కులస్తులందరూ దిక్సూచిగా ఉంటూ వివిధ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించి గౌరవప్రదమైన వృత్తిలో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ ఏఎంసి చైర్మన్ గైక్వాడ్ హనుమంతు సహకార సంఘం అధ్యక్షులు కూచి సిద్దు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దినేష్ ఉపాధ్యక్షులు కన్నం శ్రీనివాస్ ఆర్టీసీ సాయిలు పేగులాలయ్య అస్గుల రవి కన్నం సాయిలు వివిధ గ్రామాల ఎంఆర్పీఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన ధరలు వెంటనే తగ్గించాలి.. రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి: సీఐటీయూ

తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 8




ఆధ్వర్యంలో నిరసన దమ్మపేట: పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, రవాణా రంగంలోని డ్రైవర్లు, కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం దమ్మపేట ఆటో స్టాండ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసనకారులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వరుసగా పెంచుతూ ప్రజలపై అదనపు భారం మోపుతోందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేందుకే ప్రభుత్వం ఈ విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఇటీవలి రోజుల్లోనే పలుమార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంతో రవాణా రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. ఆటో, ట్రాక్టర్, లారీ, క్యాబ్, ట్రావెల్స్ వాహనాలకు గిరాకీ తగ్గిపోవడంతో డ్రైవర్లు, యజమానులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణ పథకం కారణంగా ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతిన్నదని, ఇలాంటి పరిస్థితుల్లో ఇంధన ధరల పెంపు మరింత భారంగా మారిందని అన్నారు. కార్మికులు ఎన్నో ఏళ్ల పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు కార్మిక కోడ్‌లను అమలు చేయడం ద్వారా కార్మికుల హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. వెంటనే ఆ నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని, రవాణా రంగ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ, విక్రమ్, కుటుంబరావు, ప్రసాద్, లక్ష్మీనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సార్ ప్రక్రియలో తప్పులు లేకుండా చూడాలి: తహసీల్దార్ మహేందర్ నాథ్



తానూర్: జూలై (08): (తెలంగాణ పత్రిక )

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ మహేందర్ నాథ్ బీఎల్ వోలను ఆదేశించారు.ఎన్యుమరేషన్ పత్రాలను సకాలంలో నింపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలో ఝరి(బి) గ్రామంలో బుధవారం సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ఏ మేరకు సర్వే పూర్తయింది అని తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోగా ప్రతి ఓటరు నుంచి తప్పనిసరిగా పత్రాలను తీసుకోవాలని బీఎల్వోలను ఆదేశించారు. స్థానికంగా ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఆయన వెంట బీఎల్వో మైనాబాయి,జిపిఓ రజిత, గైక్వాడ్ సాయినాథ్(కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ) తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ ఘన నివాళి



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 8

ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డా.వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూలు సమర్పించి ఘన నివాళులు అర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు ,సీనియర్ నాయకులు బండ శంకర్, మన్సూర్, ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి ,సమిండ్ల శ్రీనివాస్,చాంద్ పాషా,జిల్లా యూత్ అధ్యక్షులు భీరం రాజేష్ ,బొలిశెట్టి గంగారెడ్డి,కట్ట రాజేందర్,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్, పాక్స్ చైర్మెన్ నరసింహ రెడ్డి, బీర్పూర్ మండల అధ్యక్షులు నారపాక రమేష్, శేఖర్ రెడ్డి, సాయి,దయల శరత్,శేఖర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్లు,పట్టణ ,మండల నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అన్యాయం జరిగితే కమ్యూనిస్టు పార్టీ తరపున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తం

-సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు.



రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 08,తెలంగాణ పత్రిక.

రైల్వే టెర్మినల్ కోసం బస్టాండ్.రోడ్ల కోసం పంటలు పండించే బహదూర్ గూడ రైతుల భూములను నిబంధనలకు విరుద్ధంగా లోపాయి కారు ఒప్పందంతో రైతులను మోసం చేసినా..రైతులకు అన్యాయం చేసినా...సిపిఐ బాదరగూడ రైతుల తరపున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి మండల కార్యదర్శి నర్రగిరి తో కలిసి ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు.

ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ గత 50 సంవత్సరాల కింద సుమారు 650 ఎకరాలు ప్రభుత్వం ఆనాడు పేదలకు భూములను ఇచ్చింది ఆనాటి నుండి నేటి వరకు రైతులు ఆ భూములలో పంటలు పండించుకుంటూ జీవిస్తున్నారు. వారిలో సగం మందికి పట్టాలు లేకపోయినా అనుభవిస్తున్నారు. ఇప్పుడు ఉన్న అధికారులు పట్టాలు ఉన్న వారికి మాత్రమే ప్రభుత్వం నుండి సహకారం ఉంటుందని పట్టాలు లేని వారికి ఎలాంటి సహకారం ఉండదని చెప్పడం బాధాకరమని ఆయన అన్నారు. ప్రభుత్వ అధికారులు ఎలాంటి పక్షపాత ధోరణలు ప్రదర్శించకుండా ప్రభుత్వాన్నిబంధనలను ఉల్లంఘించకుండా పేద రైతులకు అందరికీ సమన్యాయం జరిగే విధంగా చూడాలని పర్వతాలు కోరారు. రైతులకు అన్యాయం జరిగితే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వారి తరపున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ డ్రై డే కార్యక్రమాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 8

డ్రై డే కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్.జగిత్యాల పట్టణంలోని గోత్రాల కాలనీలో నిర్వహించిన డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కాలనీలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలు, దోమల నివారణ చర్యలు, పరిశుభ్రత నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకొని, డ్రై డే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్య సిబ్బందికి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. కాలనీలో జ్వరాల పర్యవేక్షణను నిరంతరం చేపట్టడంతో పాటు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలను ముమ్మరం చేయాలని, ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్య సేవలను సమర్థవంతంగా అందించాలని ఆదేశించారు. అనంతరం వార్డులో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించి, ప్రక్రియ అమలు తీరుపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, సమర్థవంతంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, వార్డు కౌన్సిలర్ హరీష్, వానరాసి మల్లవ్వ తిరుమలయ్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ జైపాల్ రెడ్డి, శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్, మున్సిపల్ అధికారులు, ఆశా మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డుపైనే దుకాణం... ట్రాఫిక్‌కు తాళం

-ఎంజీ రోడ్డులో ఆక్రమణలతో ప్రజలకు అవస్థలు
-చర్యలు చేపట్టాలని కొత్తగూడెం కార్పొరేషన్ అధికారులకు విజ్ఞప్తి



కొత్తగూడెం, జూలై 8 (తెలంగాణ పత్రిక):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో ఆర్యవైశ్య సత్రం నుంచి సంపత్ క్లాక్ స్టోర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై ఓ ఫ్యాన్సీ అండ్ జనరల్ స్టోర్ యాజమాన్యం దుకాణానికి చెందిన వస్తువులను రోడ్డుపైనే విస్తరించి విక్రయాలు నిర్వహిస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుకాణం ముందు పూల దండలు, బోనాల సామగ్రి, అలంకరణ వస్తువులు, గృహోపకరణాలు తదితర సామగ్రిని రహదారిపై పేర్చి విక్రయాలు నిర్వహించడంతో వాహనాల రాకపోకలు ఇబ్బందికరంగా మారాయి. పండుగల సీజన్ నేపథ్యంలో కొనుగోలుదారుల రద్దీ అధికంగా ఉండటంతో రహదారి మరింత ఇరుకుగా మారి తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఫుట్‌పాత్, రహదారిని ఆక్రమించడంతో పాదచారులు రోడ్డుపైనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు ఒకేసారి ప్రయాణించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, అత్యవసర సేవల వాహనాల రాకపోకలకూ ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా రహదారులపై ఆక్రమణలను నివారించడం స్థానిక సంస్థల బాధ్యతల్లో భాగం. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ నగరంలోని రహదారులు, ప్రజా సౌకర్యాల నిర్వహణ బాధ్యతలు నిర్వర్తిస్తోంది. kothagudemmunicipality.telangana .gov.in ०1 ఈ నేపథ్యంలో కొత్తగూడెం కార్పొరేషన్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా స్పందించి రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పండుగల సమయంలో ప్రధాన రహదారులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఊరు బాగు కోసం నిలబడితే ఓర్వలేక కుట్రలు చేస్తారా

-మహిళా సంఘం సభ్యురాలు ధనలక్ష్మి
-ఎన్ని కుట్రలు చేసిన బెల్ట్ షాపులు నడువనిచ్చే ప్రసక్తే లేదు
-పాలకమండలి పై కేసులు పెడితే ఉద్యమం ఉధృతం చేస్తాం



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( జులై 8)

కమలాపూర్ బాగు కోసం నిలబడితే ఓర్వలేక కొందరు బెల్ట్ షాపుల నిర్వాహకులు, బ్రాండీ షాపుల నిర్వాహకులతో కలిసి దాన్ని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు. విచ్చల విడిగా గ్రామంలో మద్యం విక్రయాలు సాగిస్తూ అనేక ఆకృత్యాలకు కారణమవుతున్న నేపథ్యంలో గ్రామ మహిళలు మహిళా వార్డు సభ్యుల విజ్ఞప్తి మేరకు బెల్ట్ షాపులో నిషేధిస్తూ కమలాపూర్ గ్రామపంచాయతీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గ్రామపంచాయతీ ఏకగ్రీవ తీర్మానం కూడా చేసింది ఊరు బాగు కోసం తీసుకున్న ఈ నిర్ణయానికి సహకరించాలని ఫ్రెండ్షిప్ నిర్వాహకులకు గ్రామ సర్పంచ్ పాలకమండలి సభ్యులు అనేకసార్లు విజ్ఞప్తి చేశారు. ఆ విజ్ఞప్తిని ధిక్కరించి ఎడ్ల రవీందర్ అనే వ్యక్తి మద్యం విక్రయాలకు పాల్పడుతూ గ్రామపంచాయతీ తీసుకున్న తీర్మానాన్ని ధిక్కరించాడు. ఈ విషయంపై పోలీసులకు ఆప్కారి అధికారులకు సమాచారం ఇచ్చిన వారు స్పందించకపోవడంతో పాలకమండలి సభ్యులు యువకులు కొందరు బెల్ట్ షాప్ నిర్వాహన వద్దకు వెళ్లి తనిఖీ చేయగా మద్యం బయటపడింది. గ్రామపంచాయతీ తీసుకున్న నిర్ణయాన్ని కాదని ఎలా మద్యం విక్రమిస్తామని నిలదీసినందుకు గ్రామ సర్పంచ్ సహా వార్డు సభ్యులు గ్రామంలోని యువకులపై తప్పుడు కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నాడు. బెల్ట్ షాపులు నిర్వహించడమే తప్పు అని తెలిసిన కొంతమంది అవగాహన లేని వ్యక్తులు గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకమండలి సభ్యులపై రోతల రాతలు అసత్యపు ఆరోపణలు చేస్తూ వార్తలు రాశారని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలకు నిర్ణయం తీసుకుంటామాని ఎన్ని బెదిరింపులకు పాల్పడిన కుట్ర దారులు ఎన్ని కుట్రలు చేసినా బెల్ట్ షాపులను ఎట్టి పరిస్థితిలో నడవని ఇచ్చేది లేదు అని బెల్ట్ షాపు నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాలకమండలి సభ్యులపై కేసులు చేస్తే మహిళాలోకం కదిలి ఆందోళన చేస్తామాని బెల్ట్ షాపులు నిర్వహించడమే తప్పు వాళ్లను మీరు ఎలా సపోర్ట్ చేస్తారని వారు చేసే అసత్య ఆరోపణలు ఎలా ప్రచారం చేశారు. ఇప్పటికైనా తప్పు చేసిన వారు తమ తప్పు ఒప్పుకొని గ్రామపంచాయతీ పాలకమండలి నిర్ణయం మేరకు నడుచుకోవాలని లేకుంటే ఇకపై మహిళలమే కదులుతాం. మంచి పనులను అడ్డుకునేందుకు కుట్రలు చేసే వారు మీ తీరు మార్చుకోవాలి లేకుంటే ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారాని తెలియజేసారు.

# రామగుండం నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష







-ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పూర్తి పారదర్శకత
-ఎల్-1 అర్హులకే గృహాల మంజూరు
-45 రోజుల్లో నిర్మాణం ప్రారంభించాలి
-ఎల్-2లో భూమి ఉంటే ఎల్-1లోకి అవకాశం
-ప్రతి సోమవారం బిల్లుల విడుదల
-బెస్మెంట్ 600 చదరపు అడుగుల నిబంధన తప్పనిసరి,స్లాబ్ ఏరియా 750 చదరపు ఫీట్ లక మించరాదు
-గుడిసె కుటుంబాలకె తొలి ప్రాధాన్యం

పెద్దపల్లి,ప్రతినిధి జూలై-8 ( తెలంగాణ పత్రిక )

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ఆన్‌లైన్ విధానంలోనే జరుగుతోందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతెలిపారు.బుధవారం ఎన్‌టీపీసీ కాకతీయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రామగుండం నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన దరఖాస్తులను ప్రభుత్వం కంప్యూటర్ ఆధారిత విధానంలో ఎల్-1, ఎల్-2, ఎల్-3 కేటగిరీలుగా విభజించిందన్నారు. ఇంటి స్థలం ఉండి ఇందిరమ్మ గృహానికి అర్హులైన వారు ఎల్-1 జాబితాలో ఉంటారని తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సిఫారసు చేసిన ఎల్-1 దరఖాస్తులను మున్సిపల్ కమిషనర్ లాగిన్ ద్వారా గెజిటెడ్ అధికారులు పరిశీలిస్తారని, అర్హత నిర్ధారణ అనంతరం మున్సిపల్ కమిషనర్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు చేరుతాయని తెలిపారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే మంజూరు ఉత్తర్వులు జారీ అవుతాయని, మొత్తం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే జరుగుతుందని స్పష్టం చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటివరకు ఎల్-1 జాబితాలోని 449 మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అయితే వారిలో కేవలం 184 మంది మాత్రమే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించారని తెలిపారు. ధర్మారం ప్రాంతంలో నిర్మాణాలు వేగంగా కొనసాగుతుండగా, రామగుండం ప్రాంతంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదన్నారు. మంజూరైన లబ్ధిదారులంతా వెంటనే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని సూచించారు.నిబంధనల ప్రకారం ఇల్లు మంజూరైన 45 రోజులలోపు నిర్మాణం ప్రారంభించకపోతే మంజూరును రద్దు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అయితే రద్దు చేసే ముందు సంబంధిత ప్రజాప్రతినిధులు లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని, అనంతరం కూడా నిర్మాణం ప్రారంభించకపోతే ఆ ఇళ్లను రద్దు చేసి ఇతర అర్హులైన వారికి కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ బిల్లులు ప్రతి సోమవారం క్రమం తప్పకుండా విడుదల అవుతున్నాయని, లబ్ధిదారులు నిర్మాణ పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే దానికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. ధర్మారం ప్రాంతంలో మంజూరైన సుమారు 500 ఇళ్లలో కేవలం ఏడు మినహా మిగిలిన వారంతా నిర్మాణాలు ప్రారంభించారని, రామగుండం ప్రాంతంలో మాత్రం నిర్మాణ పురోగతి చాలా తక్కువగా ఉందన్నారు. ఇటీవల ప్రజాప్రతినిధుల ద్వారా అందిన 1,312 మంది లబ్ధిదారుల జాబితాలో విచారణ అనంతరం 607 మంది ఎల్-1 కేటగిరీలో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రస్తుతం వారి దరఖాస్తులు గెజిటెడ్ అధికారుల లాగిన్‌లో పరిశీలనలో ఉన్నాయని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు. మరో 700 మంది ఎల్-2 కేటగిరీలో ఉన్నారని, వీరికి ప్రస్తుతం ఇంటి స్థలం లేదన్నారు. అయితే ఇంటి స్థలం ఉన్నట్లు సంబంధిత పత్రాలు సమర్పిస్తే వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి అర్హత నిర్ధారించిన అనంతరం ఎల్-1 కేటగిరీకి మార్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే అవకాశం ఉంటుందని వివరించారు.ఎల్-3 కేటగిరీలో గతంలో ప్రభుత్వ గృహ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు ఉంటారని తెలిపారు. 2014కు ముందు ఇందిరమ్మ ఇళ్లు మంజూరై నిర్మాణం పూర్తికాని కుటుంబాలకు ప్రభుత్వం మరోసారి సహాయం అందించాలని నిర్ణయించిందన్నారు. బేస్‌మెంట్ స్థాయి వరకు మాత్రమే నిర్మాణం చేపట్టిన వారికి అక్కడి నుంచి నిర్మాణం పూర్తి చేసుకునేందుకు ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు.అర్హత ఉన్నప్పటికీ గతంలో దరఖాస్తు చేసుకోని కుటుంబాలు మున్సిపాలిటీలోని ప్రజాపాలన కేంద్రాల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆ దరఖాస్తులను హైదరాబాద్‌లో 360 డిగ్రీల పరిశీలన అనంతరం అర్హత నిర్ధారించి జిల్లాకు పంపిస్తారని, తర్వాత సాధారణ విధానంలో మంజూరు ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం బేస్మెంట్ 600 చదరపు అడుగులకు మించరాదని, స్లాబ్ ఏరియా 750 ఫీట్ లకు మించి కట్టకూడదని,అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణం చేపడితే కంప్యూటర్ ద్వారా బిల్లులు ఆమోదం పొందవని స్పష్టం చేశారు. మొత్తం ప్రక్రియ ఆన్‌లైన్‌లోనే ఉండడంతో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రజాపాలనలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు తొలి ప్రాధాన్యతనిస్తూ గుడిసెలు లేని సమాజం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ట్రాన్స్‌జెండర్లు సహా వివిధ వర్గాలకు చెందిన సుమారు 500 కుటుంబాలకు ప్రభుత్వం భూ పట్టాలు ఇవ్వగా, వారిలో 27 మంది ఎల్-1 కింద, 190 మంది గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారని, మరో 270 మంది ఇంకా దరఖాస్తు చేయలేదన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ ఎల్లయ్య, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, తహసిల్దార్ రవీందర్ రావు, కార్పొరేటర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దుప్పి మాంసం కేసులో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 8

దుప్పి మాంసం కేసులో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే.సాయి శ్రీ బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు...2021 జులై 16 రాత్రి ములకలపల్లి మండలం చాపరాపల్లి శివారు చెరువు వద్ద ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఏ మల్లికార్జున్ రావు దుప్పి మాంసం తోటి ఉన్న ఇద్దరు వ్యక్తులు తన్నీరు లోకేష్ , పసుపులేటి నాగేంద్రబాబులను విచారించగా చాపరాల పల్లి శివారు చెరువు వద్ద వెళ్లగా దుప్పి మాసంతో కొంతమంది వ్యక్తులు పరారయ్యారని తన్నీరు లోకేష్ పసుపులేటి నాగేంద్రబాబు లను విచారించగా జబ్బూరి నాగేశ్వరరావు, తన్నీరు లోకేశ్వరరావు, తన్నీరు వెంకటేశ్వరరావు, మాచినేని నాగేశ్వరరావు, పసుపులేటి నాగేంద్రబాబు, నల్లమోతు రాజేష్ భూక్య శ్రీను, బానోతు బాలాజీ నాయక్, కంచు భూషయ్య లు మాంసంతో కనపడకుండా వెళ్లిపోయారని ఫిర్యాదు చేయగా అప్పటి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి. రవి కిరణ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో ఐదుగురు సాక్షులను విచారించారు. కోర్టులో రామచంద్రపురం కు చెందిన జబ్బురి నాగేశ్వరరావు, కంచు భూషయలకు పై నేరం రోజు అయినది. వారిద్దరికీ ఒక సంవత్సరం జైలు శిక్షతోపాటు రు.5000/- జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. పై వారిలో మిగతా ఏడుగురిపై నేరం రుజువు కానందున కేసు కొట్టివేశారు. ప్రాసెక్యూషన్ ను ఏ.పి.పి. అనిల్ కుమార్ నిర్వహించారు. ఫారెస్ట్ శిక్షణ ఆఫీసర్ ముత్తయ్య, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కల్పన లు సహకరించారు.

# నవ,ఎల్. వి. పి. ఐ సంయుక్తంగా నిర్వహించుతున్న పాల్వంచ ప్రభుత్వపాఠశాలల విద్యార్థులకు కంటి వైద్య శిబిరం







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 8

నవ లిమిటెడ్ తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా ' నవలిమిటెడ్ ఎల్. వి. పి. ఐ' సంయుక్తంగా నిర్వహిస్తున్న పాల్వంచ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంటి వైద్య శిబిరాన్ని నేడు మండల పరిషత్ హైస్కూల్ ఎర్రగుంట నందు ముఖ్య అతిధిగా డి. వాసంతి, జిల్లా విద్యశాఖధికారి గౌరవ అతిధిగా డాక్టర్ తుకారాం రాథోడ్, జిల్లా ఆరోగ్య వైద్యధికారి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డి వాసంతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మౌలిక సదుపాయలు కల్పించడంలో ' నవ ' లిమిటెడ్ కృషిని కొనియాడారు. అలాగే విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయడం ప్రశంసనీయం అని తెలియచేసారు. అలాగే మరో అతిధి డాక్టర్ తుకారాం రాథోడ్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ యన్ సురేష్ చంద్ర, ఎల్. వి. ప్రసాద్, అడ్మినిస్ట్రేటర్ సి. దేవి చంద్రరావు, సి. ఎస్. ఆర్ మేనేజర్ సి. హెచ్. శ్రీనివాసరావు, పాఠశాల హెచ్. ఎమ్ పి సుధారాణి,పాఠశాల సిబ్బంది, సి ఎస్. ఆర్. సిబ్బంది, నవభారత్ కంటి వైద్య సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ వివాదంలో ఎస్సై అతి ఉత్సాహం దురుస్సు ప్రవర్తన

– ఆందోళనలో గ్రామస్తులు

జగిత్యాల, జూలై 8 (తెలంగాణ పత్రిక): జగిత్యాల జిల్లా





బీరుపూర్ మండల్ నరసింహులపల్లి గ్రామంలో గత మూడు రోజుల క్రితం జరిగిన భూవివాదంలో తెలిచిన సమాచారం ప్రకారం భోగ సత్తయ్య అనే వ్యక్తి ద్యావనపల్లి గంగాధర్ కు నాల్గు గుంటల భూమి అమ్మి రెండున్నర గుంటల భూమి పట్టా చెసి గుంటన్నర భూమి నాకు ఉంటదని భోగ సత్తయ్య భూమిని కబ్జా చెసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇంతకు ముందే ప్రజావాణిలో కలెక్టర్ కు కూడ గ్రామస్తులు దరఖాస్తు చేయడంతో రెవిన్యూ అధికారులు పరిశీలన చెసి రిపోర్ట్ ద్యావనపల్లి గంగాధర్ కు అనుకూలంగా ఇచ్చారని తెలిపారు. ఇంతలోనే భోగ సత్తయ్య మల్లి ఆ భూమికి పహరీ గోడ రాత్రి నిర్మించడంతో గ్రామానికి చెందిన వ్యక్తులు అడ్డుకోవడంతో అక్కడికి ఎస్సై పోలీసులు వచ్చి దురుస్సుగా ప్రవర్తించి చిక్కుల రవీందర్ గొర్ర లచ్చన్న రిక్కల రమేష్ లింగాల గంగన్న ఇరువురిని ఇష్టం వచ్చినట్లు లాఠీ విరిగేదాకా ఎస్సై చితకబాదరని వాపోయారు. అలాగే వీలందరు జీవన రెడ్డి మనుషులని వీళ్లను వదిలి పెట్టద్దని ఇంకా ఎస్సై రెచ్చిపోయారని మీడియా ముందు వాపోయారు. ఆ రాత్రి సమయంలో పహరీ గోడకు సర్పంచ్ భర్త ఇటికలు అందించి వార్డు మెంబర్ సిమెంట్ ఇసుక మాల్ కలిపి గోడ నిర్మించారని దానికి తోడు ఎస్సై అక్కేడే ఉండి వారికి సపోర్ట్ చేశారని ఎస్సై ఇష్టం వచ్చినట్లు లాఠీతో ఇరువురిని చితక బాధరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పంచాయతీ రెవిన్యూ అధికారులు వెంటనే పునర్ పరిశీలన చేసి గ్రామానికి చెందిన న్యాయ పరమైన భూమిని అప్పాజెప్పాలని జిల్లా పంచాయతీ రెవిన్యూ అధికారులకు ప్రభుత్వనికి విన్నవిస్తూ, ఎస్సైపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకీ గ్రామస్తులు విన్నవిస్తున్నారు.

# సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నియోజకవర్గాల వారీగా శిక్షణ

-జూలై 9, 10 తేదీల్లో మూడు కేంద్రాల్లో నిర్వహణ.
-డీఆర్డీఓ విద్యాచందన.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 8



గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక) రూపకల్పన, అమలుపై జిల్లాలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నియోజకవర్గాల వారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9, 2026న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు కొత్తగూడెం క్లబ్లో కొత్తగూడెం, ఇల్లందు, వైరా నియోజకవర్గాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు భద్రాచలంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్లో భద్రాచలం, పినపాక నియోజకవర్గాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు . జూలై 10, 2026న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పట్వారిగూడెంలోని చలికాని ఆదమ్మ ఫంక్షన్ హాల్లో అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన సర్పంచు లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. గామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక తయారీ, గ్రామ అవసరాల గుర్తింపు, ప్రాధాన్యతల నిర్ణయం, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన, ప్రభుత్వ మార్గదర్శకాల అమలుపై ఈ శిక్షణలో అవగాహన కల్పించనున్నట్లు డీఆర్డీఓ విద్యాచందన తెలిపారు. సంబంధిత నియోజకవర్గాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు నిర్ణీత తేదీ, సమయానికి ఆయా శిక్షణా కేంద్రాలకు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# కేజీబీవీ పాఠశాల అకస్మితంగా తనిఖీ

-మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి

కోటగిరి తెలంగాణ పత్రిక జులై 8.



కోటగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, ఎత్తొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి తనిఖీలను చేపట్టడం జరిగిందన్నారు. పాఠశాల ల్లోని పలు రిజిస్టర్ లను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తూ నాణ్య తతో కూడిన భోజనాన్ని అందించాలన్నారు. కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థునీల శాతం అధికంగా ఉండటంతో వారికి సరిపడా టాయి లెట్స్ లేకపోవడంతో ఉన్నత అధికారులకు నివేదిక అందజేస్తానని తెలిపారు. విద్యార్థినులకు రుచికర మైన భోజనాన్ని మెను ప్రకారం అందించాలని పాఠశాల ప్రధానఉపాధ్యాయురాలకు సవితారా ణికి ఆదేశించారు. పాఠశాల పక్కన కొండ ప్రాంతం ఉండటంతో వర్షాలు అధికంగా కురిసి నప్పుడు వరద వచ్చే అవకాశాలు ఎక్కువ ఉండటంతో ప్రత్యేక నిధులతో కాలువ తీసేందుకు నిధులను మంజూరు చేయుటకు కృషి చేస్తానని అన్నారు. వర్షాకాలం ఉండటంతో చుట్టుపక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గడ్డి పిచ్చి మొక్కలను తొలగించి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పక్క బిల్డింగ్ నిర్మాణం చేపట్టుతున్న పరిసరాలను పరిశీలిస్తూ నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో విష్ణు మండల విద్యాధికారి శ్రీనివాసరావు పంచాయతీరాజ్ ఏఈ నవదీష్ గౌడ్ గ్రామపంచాయతీ ఈవో సందీప్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవితారాణి, అలివేలు ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

# వెల్దుర్తి సహకార సంఘంలో రైతులకు యూరియా అందుబాటులో

-4,950 యూరియా బస్తాలు రాగా.. 450 బస్తాలు నిల్వ
-యూరియా యాప్ ద్వారా కొనుగోలు చేయాలని సీఈఓ అశోక్ సూచన



వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 08 (తెలంగాణ పత్రిక):

వరి సాగు సీజన్ నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా ఎరువులను అందుబాటులో ఉంచినట్లు వెల్దుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) సీఈఓ అశోక్ తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని యూరియా నిల్వలను ఎప్పటికప్పుడు సమకూరుస్తున్నామని ఆయన పేర్కొన్నారు.సహకార సంఘానికి ఇప్పటి వరకు మొత్తం 4,950 యూరియా బస్తాలు చేరగా, వాటిలో రైతులకు పంపిణీ అనంతరం ప్రస్తుతం 450 యూరియా బస్తాలు నిల్వలో ఉన్నాయని తెలిపారు. రైతులు అవసరానికి అనుగుణంగా యూరియా ఎరువులను యూరియా యాప్ ద్వారా నమోదు చేసుకుని కొనుగోలు చేయాలని సూచించారు. అదేవిధంగా, యూరియాతో పాటు రైతులకు అవసరమైన ఇతర రసాయన ఎరువులు కూడా సహకార సంఘంలో తగినంత నిల్వలో ఉన్నాయని వెల్లడించారు. రైతులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా అవసరమైన ఎరువులను సహకార సంఘం ద్వారా పొందాలని, అక్రమ నిల్వలు లేదా అధిక ధరలకు కొనుగోలు చేయవద్దని సూచించారు. వ్యవసాయ పనులు వేగంగా సాగుతున్న నేపథ్యంలో రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైతే అదనపు నిల్వలను కూడా తెప్పించే ఏర్పాట్లు చేస్తున్నామని సీఈఓ అశోక్ తెలిపారు.

# మా అభాగ్యుల వృద్ధాశ్రమంలో దుప్పట్లు, పండ్ల పంపిణీ




గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని "మా అభాగ్యుల "వృద్ధాశ్రమంలో చికోడు గ్రామానికి చెందిన కరెడ్ల తిరుమల్ రెడ్డి దంపతుల కుమారుడు, నవీన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఓ దాతృత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ "మా అభాగ్యుల" వృద్ధాశ్రమంలోని వృద్ధులకు 40,000 విలువ గల దుప్పట్లు, టవాలా,ప్లేటు గ్లాసు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధుల ఆశీర్వాదాలు తీసుకుని వారి యోగక్షేమాలను తిరుమల్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మా అభాగ్యుల నిర్వాహకులు మల్లు గారి నర్సాగౌడ్ మాట్లాడుతూ, పుట్టినరోజులను ఆడంబరంగా జరుపుకోవడం కంటే సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ, చికోడు గ్రామ సర్పంచ్ బొమ్మ న ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, మాజీ ఎంపిటిసి లక్ష్మణ్, వార్డ్ మెంబర్ పెద్ద వెంకటస్వామి కుటుంబ సభ్యులు, స్నేహితులు,స్థానిక ప్రజా ప్రతినిధులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన




ఎల్ఎండి కాలనీ,కరీంనగర్ (తెలంగాణ పత్రిక) జులై 8

రాష్ట్ర స్థాయి అత్య పత్య పోటీలకు ఎంపికైన జెడ్పిహెచ్ఎస్ ఎల్ఎండి కాలనీ విద్యార్థులు. ఈరోజు కరీంనగర్ లోనీ అంబేద్కర్ స్టేడియం లో జరిగిన జిల్లా స్థాయి అత్య పత్య ఎంపిక పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి ఎంపికైన విద్యార్థులను,పిడి బన్సీలాల్ ను హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలు చదువులతో పాటు ఆటల్లోనూ ముందుండి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని తెలిపారు.

# వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఘన నివాళులు



పాలకుర్తి(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల సంక్షేమమే లక్ష్యంగా అనేక ప్రజాహిత పథకాలను అమలు చేసిన మహానేతగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములై సేవ చేయాలనే వైఎస్ఆర్ ఆశయాలను ప్రతి ప్రజాప్రతినిధి ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులర్పించారు.

# వై.ఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులు






పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :

దివంగత ముఖ్యమంత్రి వై, ఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను తొర్రూరు పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సుంచు సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పరామర్శించారు. ఈ సందర్భంగా అనుమాండ్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... వైఎస్సార్ పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన ప్రజానాయకుడని అన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుపేదల కోసం ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకుడు రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి సేవలందించిన మహోన్నత నాయకుడని పేర్కొన్నారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో నిలిచాయని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సేవా దృక్పథంతో ప్రజలకు చేరువ కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్, మండల నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, దేవరకొండ శ్రీనివాస్, బిజ్జాల వరప్రసాద్, మాజీ సర్పంచ్ తమ్మడపల్లి సంపత్, రావుల అనిల్ రెడ్డి, మడిపెల్లి ఉపసర్పంచ్ ఉపేందర్ రెడ్డి, చర్లపాలెం ఉపసర్పంచ్ జినుగా రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, యువజన నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు వెంటనే చెల్లించాలి

**-సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకుడు పండూరి వీరబాబు**

తెలంగాణ పత్రిక దమ్మపేట, జూలై 8

ఇందిరమ్మ గృహాల నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకుడు పండూరి వీరబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, చివరి బిల్లు వస్తుందనే నమ్మకంతో పలువురు పేద కుటుంబాలు అప్పులు చేసి ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేశారని, కానీ ఇప్పటికీ అధికారులు బిల్లులు విడుదల చేయకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో, ముఖ్యంగా దమ్మపేట మండలంలో 23 ఇందిరమ్మ ఇళ్లకు




సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి (ఈసీ) కారణంగా బిల్లులు నిలిచిపోయాయని చెబుతున్నారని, అయితే ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇచ్చి వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం కనిపించడం లేదని విమర్శించారు. పేదలు అప్పులు చేసి నిర్మించిన ఇళ్లకు బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు. ఎమ్మెల్యే ఈ సమస్యపై ప్రత్యేక చొరవ తీసుకుని పెండింగ్ బిల్లులు విడుదల అయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత లబ్ధిదారుల ఎంపికలో కూడా పారదర్శకత లోపించిందని ఆరోపించారు. నిజంగా ఇల్లు, స్థలం లేని పేదలకు ప్రాధాన్యం ఇవ్వకుండా, అర్హతలపై అనుమానాలు ఉన్న వారికి ఇళ్లు మంజూరు చేశారని విమర్శించారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పండూరి వీరబాబు డిమాండ్ చేశారు.

# కోట్లతో వేసిన రోడ్లు కేజీ వీల్స్‌తో పాడైపోతున్నాయంటూ ఆందోళన

**-వరినాట్ల సీజన్‌లో రహదారులకు ముప్పు.. ఇనుప చక్రాల ట్రాక్టర్లతో పెరుగుతున్న నష్టం**
**-బీటీ రోడ్లపై కేజీ వీల్స్ నిషేధించాలని వాహనదారుల డిమాండ్**
**-కేజీ వీల్స్‌తో బీటీ రోడ్లు ధ్వంసం.. అధికారుల చర్యల కోసం ఎదురుచూపులు**

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 08 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో వరినాట్ల సీజన్ ప్రారంభం కావడంతో ట్రాక్టర్లకు అమర్చిన ఇనుప కేజీ వీల్స్ (కేజ్ వీల్స్) బీటీ రహదారులపై సంచరిస్తుండటంతో రోడ్లు వేగంగా దెబ్బతింటున్నాయని వాహనదారులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి పొలాల్లో బురదలో పనిచేసేందుకు ఉపయోగించే కేజీ వీల్స్‌ను తొలగించకుండా నేరుగా బీటీ రోడ్లపై ట్రాక్టర్లు నడపడం వల్ల రహదారుల ఉపరితలం పూర్తిగా చెదిరిపోతోందని ప్రజలు చెబుతున్నారు. ఇనుప చక్రాల ఒత్తిడికి రోడ్లపై లోతైన గాట్లు, గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ




గుంతలు నీటితో నిండిపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని వాహనదారులు వాపోతున్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన బీటీ రహదారులు కొద్ది రోజుల్లోనే ధ్వంసమవుతుండడం ఆందోళన కలిగించే విషయమని స్థానికులు పేర్కొంటున్నారు. రోడ్లు పాడవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణం కష్టంగా మారడంతో పాటు అత్యవసర సేవలు, విద్యార్థుల రాకపోకలు, రైతుల రవాణాపైనా తీవ్ర ప్రభావం పడుతోందని చెబుతున్నారు. వ్యవసాయ అవసరాల కోసం కేజీ వీల్స్ వినియోగించడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదని, అయితే బీటీ రహదారులపై వాటితో ట్రాక్టర్లను నడపకుండా కఠినంగా నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు. రవాణా శాఖ, పోలీసు శాఖ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బీటీ రహదారులను కాపాడేందుకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, లేకపోతే ప్రతి వరినాట్ల సీజన్‌లో కోట్ల రూపాయలతో నిర్మించిన రహదారులు దెబ్బతిని ప్రజాధనం వృథా కావడంతో పాటు ప్రమాదాలు మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వెల్దుర్తిలో వైభవంగా హనుమాన్ దేవాలయ ఐదవ వార్షికోత్సవం

**-గణపతి హోమం నుంచి మహా అన్నదానం వరకు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు**
**-మాజీ జెడ్పీటిసి అముద ఆంజనేయులు**

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 08 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్ దేవాలయ ఐదవ వార్షికోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాలయ నిర్వాహకుడు, మాజీ జెడ్పీటీసీ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో, పూలతో సుందరంగా అలంకరించి భక్తిశ్రద్ధల మధ్య ఉత్సవాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఉదయం విఘ్నేశ్వరుని అనుగ్రహం కోసం గణపతి హోమంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అనంతరం పుణ్యాహవాచనం, కలశ స్థాపన, వేద మంత్రోచ్చారణ, అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, ఆంజనేయ స్వామికి సింధూరాభిషేకం, వడమాల సమర్పణ, ఆకుపూజ, హనుమాన్ చాలీసా పారాయణం, సుందరకాండ




పారాయణం, సీతారాముల కల్యాణ మహోత్సవం, మహా మంగళహారతి వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయానికి విచ్చేసే భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం, తీర్థప్రసాదాల పంపిణీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో పాల్గొనే భక్తులు ఆంజనేయ స్వామి ఆశీస్సులు పొంది ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు పొందాలని ఆకాంక్షించారు. వెల్దుర్తి మండలంతో పాటు పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని దేవాలయ నిర్వాహకుడు, మాజీ జెడ్పీటీసీ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. ఆలయంలో జరిగే ప్రతి కార్యక్రమం భక్తి, సంప్రదాయం, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# ప్రజల కోసం ప్రతి క్షణం పరితపించిన మహనీయుడు వైయస్సార్

**-రైతు ముఖంలో చిరునవ్వు చూడటమే ధ్యేయంగా జీవించిన రైతు బాంధవుడు,**
**-కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు ఈ సందర్భంగా తిరుపతి గౌడ్ మాట్లాడుతూ,అందరిని ఆప్యాయంగా పలకరించే నిరుపేదల పెన్నిధి, రైతు బాంధవుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి మనకు దూరమైపోయి 15 ఏళ్లు గడిచాయి. ప్రజల బాగు కోసం ప్రతి క్షణం పరితపించిన నాయకుడు వైయస్ఆర్. ఆ ప్రజల




సంక్షేమం కోసం వారి వద్దకు వెళ్తూ సెప్టెంబర్2, 2009న మన కళ్ల ముందు నుంచి దూరమయ్యారు. కోట్లాది మందిని కన్నీటి సంద్రంలోకి నెట్టి తాను కానరాని లోకాలకు చేరుకున్నారు. మన మధ్యన ఆయన భౌతికంగా లేకపోయినా.. ఆయన జ్ఞాపకాలు నిలిచే ఉన్నాయి. వైయస్ఆర్ అమలు చేసిన ఎన్నెన్నో పథకాలతో బడుగు, బలహీన వర్గాల్లోని ప్రతి కుటుంబమూ లబ్ధి పొందాయి. కర్షకుడు, కార్మికుడు, విద్యార్థి, వికలాంగుడు, మహిళ, నేతన్న, వృద్ధాప్య.. ఇలా అన్ని వర్గాలకు ఆయన చేసిన సేవలు మరవలేనివి 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' ద్వారా ఆ మహానేత వైయస్ఆర్ ఎందరికో పునర్జన్మ ఇచ్చారు. ఆ మహామనీషి శ్రీకారం చుట్టిన పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి వ్యక్తి ఆయనను నిత్యం స్మరించుకుంటూనే ఉన్నాడు. ఉచిత విద్యుత్ మొదలు జలయజ్ఞం వరకూ నిరంతరం రైతుల కోసం తపిస్తూ.. దండగన్న వ్యవసాయాన్ని పండగలా మార్చిన ఘనత ఆయనదే. పరిపాలనలో మానవత్వాన్ని జోడించి నవయుగానికి నాంది పలికిన మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి.చిరస్థాయిలో నిలిచిపోయారని ఇవి కేవలం పథకాలు, అభివృద్ధి పనులు మాత్రమే కాదని దూరదృష్టికి, ప్రజా సంక్షేమ పాలనకు చిరస్మరణీయ చిహ్నాలన్నారు.ఆయన జయంతి సందర్భంగా ఆ మహానేతకు ల నివాళులు తెలుపుతూ ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ల చే పరస్పర అవగాహన కార్యక్రమం







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 8

సింగరేణి సంస్థ విజిలెన్స్ విభాగం కోల్ ఇండియా లో విజిలెన్స్ డిపార్ట్మెంట్ ల పనితీరు పై అవగాహన కల్పించటానికి సింగరేణి సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ సంయుక్తముగా సింగరేణి సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్, ఐఆర్‌టిఎస్ అధ్యక్షతన బుధవారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సింగరేణి విజిలెన్స్ సిబ్బంది తో కోల్ ఇండియా చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బ్రజేష్ కుమార్ త్రిపాటి, ఐఆర్ఎస్ఈ చే పరస్పర అవగాహనా కార్యక్రమం నిర్వహించబడినది. ఈ సందర్భంగా ముందుగా సింగరేణి సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్, ఐఆర్‌టిఎస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ఆవిర్భావం, ఏరియాల వారీగా ఉన్న ఉపరితల భూగర్భ గనుల గురించి, ఈ ఏడాది సాధించిన రికార్డు ఉత్పత్తి, రవాణా, టర్నోవర్, సంస్థ వృద్ధి రేటును బొగ్గు ఉత్పత్తితో పాటు వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్, సోలార్ రంగాల్లోకి విజయవంతంగా అడుగుపెట్టిందని వివరించారు. అనంతరం సింగరేణి సంస్థలో వివిధ అంశాలపై విజిలెన్స్ విభాగం నిర్వహించే విధి విధానాల గురించి వివరించారు. తదుపరి కోల్ ఇండియా లిమిటెడ్ లో అవలంబించే విధి విధానాలపై కోల్ ఇండియా చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బ్రజేష్ కుమార్ త్రిపాటి, ఐఆర్ఎస్ఈ చే సంస్థలో పనిచేసే విజిలెన్స్ అధికారులకు ఉద్యోగులకు వివరించి పరస్పర అవగాహనా కల్పించారు. సింగరేణి సంస్థలో విజిలెన్స్ విభాగం నిర్వహించే కొన్ని ప్రాముఖ్యమైన విషయాలను ప్రశంసిస్తూ అట్టి విషయాలను కోల్ ఇండియా లో అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతే కాకుండా కోల్ ఇండియా అనుబంధ సంస్థలలో విజిలెన్స్ విభాగాలు చేపట్టిన ముఖ్యమైన కార్యకలాపాలను ను సింగరేణి సంస్థ లో అమలుపచటం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమములో సింగరేణి సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్, ఐఆర్‌టిఎస్, కోల్ ఇండియా చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బ్రజేష్ కుమార్ త్రిపాటి, ఐఆర్ఎస్ఈ, కోల్ ఇండియా జిఎం(విజిలెన్స్) ఎన్.ఆర్.శ్రీవాస్తవ, జిఎం ఓ టిఎస్ టు సివిఓ సిఐఎల్ అవినాష్ మదన్వాడ్, సింగరేణి విజిలెన్స్ హెచ్ఓడి (విజిలెన్స్) ఎస్.వి.మురళీధర్ రాజు, సింగరేణి విజిలెన్స్ అధికారులు విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రైతు వ్యవసాయ పండగ

-కాంగ్రెస్విమండల అధ్యక్షులు తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 8






రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి టపాకాయలు కాల్చి రైతు పండుగను ఘనంగా జరుపుకున్నారు రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను రైతులు అభినందించారు ఈసందర్భంగా మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్ మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలుపుతూ రైతు భరోసా, సాగునీటి సౌకర్యాల మెరుగుదల, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతులను, పేదలను, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బండమీది దేవయ్య రాఘవాపురం వెంకటేష్ కొంకటి కిషన్ తో పాటు తాళ్ల బాలాగౌడ్ చేరారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు రైతులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుప్పి మాంసం కేసులో ఇద్దరికి ఏడాది జైలు, 5 వేల జరిమానా

-2021 కేసులో కొత్తగూడెం కోర్టు తీర్పు । 7 మందిని నిర్దోషులుగా విడుదల

లికొత్తగూడెం లీగల్:లిజూలై 08(తెలంగాణ పత్రిక)



దుప్పి మాంసం వద్ద పట్టుబడిన కేసులో ఇద్దరు వ్యక్తులకు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.5000/- జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే. సాయి శ్రీ బుధవారం తీర్పు వెలువరించారు.

**కేసు వివరాలు:**

2021 జులై 16 రాత్రి ములకలపల్లి మండలం చాపరాపల్లి శివారు చెరువు వద్ద ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఏ. మల్లికార్జున్ రావు గస్తీలో ఉండగా దుప్పి మాంసంతో ఉన్న తన్నీరు లోకేష్, పసుపులేటి నాగేంద్ర బాబులను పట్టుకున్నారు. విచారణలో మరికొంత మంది పరారైనట్లు తెలియడంతో, జబ్బారి నాగేశ్వరావు, తన్నీరు లోకేశ్వరరావు, తన్నీరు వెంకటేశ్వరరావు, మాచినేని నాగేశ్వరరావు, పసుపులేటి నాగేంద్రబాబు, నల్లమోతు రాజేష్, భూక్య శ్రీను, బానోతు బాలాజీ నాయక్, కంచు భూషయ్యలపై ఫిర్యాదు నమోదైంది. అప్పటి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి. రవికిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు.

**కోర్టు తీర్పు:**

విచారణ సందర్భంగా కోర్టు 5 మంది సాక్షులను విచారించింది. విచారణ అనంతరం రామచంద్రపురం గ్రామానికి చెందిన జబ్బారి నాగేశ్వరరావు, కంచు భూషయ్యలపై నేరం రుజువైందని తేల్చింది. వారిద్దరికీ ఒక్కొక్కరికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.5000/- జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

ఇక మిగిలిన ఏడుగురు నిందితులపై నేరం రుజువు కానందున వారిని నిర్దోషులుగా విడుదల చేస్తూ కేసును కొట్టివేశారు.

**ప్రాసిక్యూషన్ తరఫున** ఏపీపీ అనిల్ కుమార్ వాదనలు వినిపించారు. ఫారెస్ట్ శిక్షణ ఆఫీసర్ ముత్తయ్య, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కల్పన కేసు దర్యాప్తులో సహకరించారు.

# మండల బిజెపి బూత్ ఏజెంట్ల సమావేశం

-మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 8



బీజేపీ కేంద్ర, రాష్ట్ర, జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు మండల స్థాయి బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏ-2) సమావేశం భాజపా మండలం అధ్యక్షులు కోడె రమేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు సర్ సహ ఇంచార్జ్ మల్లారపు సంతోష్ రెడ్డి హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం బూత్ స్థాయి కార్యకలాపాలపై చర్చిస్తూ, రాబోయే ఎన్నికలలో బీజేపీ విజయానికి ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు మండలంలోని ప్రతి బూత్‌ను బలంగా మార్చి ప్రజల ఓటర్ నమోదు ప్రక్రియలు గుర్తించి పరిష్కరించే దిశగా పార్టీ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సర్పంచ్ పొన్నాల మహేష్ బండ దేవయ్య బిఎల్ఏ 2 నాయకులు స్వామి నాగరాజు గౌడ్ సర్వోత్తమ్ సత్యం మధు రవీందర్ దేవేందర్ నాయక్ లింగం దేవేందర్ యాదవ్ దేవరాజు శ్రీనివాస్ చారి శ్రీనివాస్ నర్సింలు బాలయ్య రాజు శ్రీశైలం శంకర్ నవీన్ పాల్గొన్నారు

# ఖాజాపూర్ లో మెడిసిటీ మేడ్చల్ వారిచే ఉచిత వైద్య శిబిరం

-మెదక్ జిల్లా చిన్న శంకరంపేట




(తెలంగాణ పత్రిక), జులై 8

చిన్న శంకరం పేట మండలం ఖాజాపూర్ గ్రామంలో బుధవారం మెడ్చల్ మెడిసిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరం కు వివిధ రకాల రోగులు బీపి, షుగర్, దీర్ఘకాలిక రోగులకు మెడిసిటీ వైద్య బృందం డాక్టర్స్. వైష్ణవి శ్వేత.సంధ్య. అక్షయ.నర్సింగ్. చే వైద్యపరిక్షలు చేసుకొన్నారు. వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన హాస్పటల్ సిబ్బంది కీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మెడిసిటీ మార్కెటింగ్ సిబ్బంది సంజయ్ బాబు. సాయి గౌడ్. సాయి సురేష్ రెడ్డి.రాజా గౌడ్. భూమిక. స్థానిక గ్రామ సర్పంచ్ మన్నే బాలస్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.
మీరు కోరిన విధంగా సమాచారాన్ని స్పష్టంగా, వార్తా కథనం శైలిలో కింద అందించాను.

## పోస్టల్ సేవలపై ప్రజలకు అవగాహన: సద్వినియోగం చేసుకోవాలని మాలోత్ వీరన్న పిలుపు



తెలంగాణ పత్రిక దమ్మపేట, జూలై 8

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లింగాలపల్లిలో పోస్టల్ సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్వంచ సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ మాలోత్ వీరన్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత తపాలా శాఖ సామాన్య ప్రజలకు అందిస్తున్న వివిధ రకాల పొదుపు, ఆర్థిక, బీమా సేవల గురించి ఆయన వివరించారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని సూచించారు.

**పోస్టాఫీసు ద్వారా అందుబాటులో ఉన్న ప్రధాన సేవలు:**

పొదుపు పథకాలు: సేవింగ్స్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్ (ఆర్ డి), టైమ్ డిపాజిట్ (టీడీ), మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ (ఎం ఐ ఎస్), సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్సీ ఎస్ఎస్), పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పి పి ఎఫ్), సుకన్య సమృద్ధి యోజన.

**బీమా రక్షణ:**

పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పి ఎల్ ఐ), గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఆర్ పి ఎల్ ఐ).

**ఇతర సేవలు:**

ఆధార్ సేవలు, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సేవలు, నగదు లావాదేవీలు, మనీ ట్రాన్స్‌ఫర్, స్పీడ్ పోస్ట్, మరియు రిజిస్టర్డ్ పోస్ట్.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పారావు, మాజీ సర్పంచ్ చాప రాఘవయ్య, పంచాయతీ కార్యదర్శి మాలోత్ రాంబాబు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ టి.గిరిబాబు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఎన్.శ్రీను, పోస్టల్ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఎరువుల వినియోగం పై రైతులకు అవగాహణ



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జులై 8:

చిన్నశంకరంపేట మండలం చందంపేటలో రైతులకు ఎరువుల వినియోగంపై అవగాహణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. శాస్త్రవేత్త రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. యూరియా, ఫాస్ఫేట్ వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు వాడితే దిగుబడితో పాటు రైతులకు అధిక లాభాలు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నాయిని ప్రవీణ్‌కుమార్, ఉపసర్పంచ్ నర్సింలు, వ్యవసాయ నిపుణులు, సుధాకర్, రైతులు రామానుజాపురం ప్రభాకర్, యాదగిరి, రైతులు తదితరులు పాల్గొన్నారు

# పిత్తాశయ రాళ్లను నిర్లక్ష్యం చేయొద్దు

-డా. శ్రీమన్నారాయణ
-పిల్లల్లో జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం, తగినంత నీరు తీసుకోకపోవడం వలన పిత్తాశయ లో రాళ్లు ఏర్పడతాయి

నల్గొండ జిల్లా బ్యూరో//జూలై 8:(తెలంగాణ పత్రిక):-



ప్రస్తుతం పిత్తాశయ రాళ్ల గాళ్ళు బ్లేడ్డర్ స్టోన్స్ సమస్య వయస్సు, లింగ భేదం లేకుండా అన్ని వర్గాల వారిలో పెరుగుతోందని, ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని యశోద హాస్పిటల్స్, సోమాజిగూడకు చెందిన సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. శ్రీమన్నారాయణ అన్నారు. నల్గొండలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఈ సమస్య ప్రధానంగా 40 సంవత్సరాలు దాటిన, అధిక బరువు ఉన్న మరియు పలుమార్లు గర్భం దాల్చిన మహిళల్లో ఎక్కువగా కనిపించేదని, ప్రస్తుతం పిల్లల నుంచి పెద్దల వరకు అందరిలోనూ ఈ సమస్యను గుర్తిస్తున్నామని తెలిపారు. పిల్లల్లో జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం, తగినంత నీరు తాగకపోవడం, కొన్ని రక్త సంబంధిత వ్యాధులు ప్రధాన కారణాలుగా ఉంటే, పెద్దల్లో బయట ఆహారం ఎక్కువగా తీసుకోవడం, అధిక కొవ్వు పదార్థాలు తినడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఒకేసారి ఎక్కువగా భోజనం చేయడం (బింజ్ ఈటింగ్), ప్రసవానంతర మార్పులు వంటి కారణాలు పిత్తాశయ రాళ్లకు దారితీస్తున్నాయని వివరించారు. గ్యాస్ సమస్య, కడుపు నొప్పి, ముఖ్యంగా కుడివైపు పై పొత్తికడుపులో నొప్పి, వెన్నునొప్పి, కడుపు ఉబ్బరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. చికిత్స ఆలస్యం చేస్తే కామెర్లు (జాండిస్), జ్వరం, ప్యాంక్రియాటైటిస్ (పంక్రీటైటిస్ ), సెప్సిస్ (సెపసిస్) వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పిత్తాశయ రాళ్లకు శాశ్వత చికిత్స శస్త్రచికిత్స మాత్రమేనని, రాళ్లు ఉన్నట్లు నిర్ధారణ అయిన తర్వాత వైద్యుల సలహా మేరకు సరైన సమయంలో శస్త్రచికిత్స చేయించుకోవడం ఉత్తమమని తెలిపారు. ఈ శస్త్రచికిత్సలో రాళ్లతో పాటు మొత్తం పిత్తాశయాన్ని తొలగిస్తారని వివరించారు. ప్రస్తుతం లాపరోస్కోపిక్, రోబోటిక్ విధానాల్లో శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ముఖ్యంగా రోబోటిక్ శస్త్రచికిత్స ద్వారా తక్కువ నొప్పి, త్వరగా కోలుకోవడం, తక్కువ రక్తస్రావం, తక్కువ సమస్యలు వంటి ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం సుమారు ఒక నెల రోజుల పాటు వేయించిన ఆహారం, అధిక నూనె పదార్థాలు తగ్గించి, తేలికపాటి ఆహారం తీసుకోవాలని సూచించారు. పిత్తాశయ రాళ్ల వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం చాలా అరుదని, అయితే రాళ్లను ఎక్కువకాలం నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో చికిత్స పొందడం ద్వారా అనవసరమైన సమస్యలను నివారించవచ్చని డా. శ్రీమన్నారాయణ పేర్కొన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో యశోద హాస్పిటల్స్, సోమాజిగూడకు చెందిన మేనేజర్ ఉమేష్, అసిస్టెంట్ మేనేజర్ వినోద్, పాత్రికేయ మిత్రులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు

-రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన
-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 8:(తెలంగాణ పత్రిక):-





మిర్యాలగూడ నియోజకవర్గంలో దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా పలు చోట్ల వారి చిత్రపటానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల సంక్షేమనికి ఎంతో కృషి చేసిన వ్యక్తి అని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలతో చిరునవ్వును ఇచ్చిన నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని అన్నారు. రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు సహా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల మనసుల్లో చిరస్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచి, సంక్షేమ పాలనకు కొత్త దిశానిర్దేశం చేసిన నాయకుడిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటాని కి ఘన నివాళులు అర్పించారు.

# మిర్యాలగూడను పరిశుభ్రరహిత పట్టణంగా తీర్చిదిద్దటమే లక్ష్యం మున్సిపల్ చైర్మన్ సుధా బాలు

మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 8:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణాన్ని పరిశుభ్రంగా సమస్యల రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ రోజు మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి చిలుకూరి సుధా బాలకృష్ణ 44వ, 46వ మరియు 48వ వార్డుల్లో విస్తృతంగా పర్యటించి స్థానిక పరిస్థితులను పరిశీలించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ కుమారి నర్రా శ్రీజా రెడ్డి, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి, 44వ వార్డు కౌన్సిలర్ మగ్గం రమేష్, 46వ వార్డు కౌన్సిలర్ బంటు శ్రీనివాస్, 48వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి పందిరి అనిత, జవాన్లు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలతో కలిసి వార్డులలో పర్యటించారు. కాలనీలలో డ్రైనేజీల నిర్వహణ, చెత్త సేకరణ, తడి--పొడి వ్యర్థాల వేరు చేయడం, రహదారుల పరిస్థితి, పార్కుల నిర్వహణ, వర్షాకాలంలో నీరు నిలిచే ప్రాంతాలు, మురుగు నీటి ప్రవాహం, పారిశుధ్య పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి అవసరమైన చోట వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టాలని, ప్రతి వార్డులో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ప్రజల సమస్యలకు వెంటనే స్పందించడం నాణ్యమైన మౌలిక వసతులు కల్పించడం మరియు ప్రతి వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే మున్సిపాలిటీ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి చిలుకూరి సుధ బాలకృష్ణ పేర్కొన్నారు.

# ఓటరు జాబితా సవరణపై బీఆర్ఎస్ కార్యకర్తలు దృష్టి సారించాలి

-ప్రతి ఓటు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని భూపతి శ్రీనివాసరావు పిలుపు

చంద్రుగొండ, జూలై 8 (తెలంగాణ పత్రిక):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలోని చంద్రుగొండ మండలం పోకలగూడెం గ్రామపంచాయతీలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు అవగాహన కల్పించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్ రేగా కాంతారావు పిలుపు మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ బీసీ సెల్ జిల్లా నాయకుడు భూపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు తప్పనిసరిగా నమోదు అయ్యేలా పార్టీ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కొత్త ఓటర్లను నమోదు చేయడంతో పాటు, పేర్లు, చిరునామాలు, ఫోటోలు తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే, గ్రామాల్లోని ప్రతి బూత్ పరిధిలో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించాలని, ఒక్క ఓటు కూడా కోల్పోకుండా చూసే బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడూ తన ఓటును నమోదు చేసుకొని వినియోగించుకునేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 46వ బూత్ నాయకుడు ఆదిమల్ల సత్యనారాయణతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సువిద్య హైస్కూల్లో మాక్ ఎలక్షన్ కార్యక్రమం



జగిత్యాల, జూలై 8 (తెలంగాణ పత్రిక):



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంత విలువైనదో చిన్నప్పటి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు జగిత్యాల పట్టణంలోని సువిద్య స్మార్ట్ స్కూల్ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల కొరకు మండలి ఎన్నికల పేరుతో మాక్ ఎలక్షన్ నిర్వహించి ప్రజాస్వామ్య స్ఫూర్తిని అవగాహనను విద్యార్థుల్లో కల్పించారు. జగిత్యాల పట్టణంలోని రాంబజార్‌లో ఉన్న సువిద్య స్మార్ట్ స్కూల్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలను మాక్ ఎలక్షన్ రూపంలో నిర్వహించారు. స్కూల్ లీడర్ ఆర్ట్స్ అండ్ స్పోర్ట్స్ సెక్రటరీ డిసిప్లిన్ కమాండర్ వంటి వివిధ పదవులకు విద్యార్థులు అభ్యర్థులుగా పోటీ చేశారు. ఎన్నికల ప్రక్రియను నిజమైన ఎన్నికల తరహాలో నిర్వహిస్తూ బ్యాలెట్ ద్వారా విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేయడం అభ్యర్థిని ఎన్నుకోవడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువ వంటి అంశాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించిన కొండూరి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ఇద్దరు యువకులు ఇటీవల మాచారెడ్డి మండలం రోడ్డు ప్రమాదంలో కోట లింగం యాదవ్ కుమారుడు అనిల్ యాదవ్ బంగ్లా సుదర్శన్ గౌడ్ మనవడు రమేష్ గౌడ్ కొడుకు అన్వేష్ గౌడ్ అను ఇద్దరు స్నేహితులు మరణించగా బుధవారం రోజున నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు వారి వెంట స్థానిక మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గంద్యదపు రాజు గంభీరావుపేట వార్డు సభ్యులు ఎగదండి స్వామి గ్యార దేవరాజ్ కరువారి శంకర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చేరాల వెంకటస్వామి గౌడ్ సింగారపు నాగరాజు గౌడ్ బండ రమేష్ శనిగారపు ఆనందం బిఆర్ఎస్ యూత్ నాయకులు చిట్టంపల్లి బిక్షపతి జిల్లెల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట మండల గౌడ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

ఇల్లంతకుంట జూలై 8 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల గౌడ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని మండల అధ్యక్షుడు గజ్జెల రాజశేఖర్ గౌడ్ బుధవారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా ముత్యం బాలగౌడ్, కోహెడ భాస్కర్ గౌడ్, బండారు మహేష్ గౌడ్, గుండ వెంకటేశం గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కోహెడ రాజయ్య గౌడ్, అధికార ప్రతినిధులుగా బత్తిని మల్లయ్య గౌడ్, ముత్యం అమర్ గౌడ్, కోశాధికారిగా బండారు నరేష్ గౌడ్, మీడియా ప్రతినిధులుగా బండారి శ్రీనివాస్ గౌడ్, నాయిని తిరుపతి గౌడ్, ప్రచార కార్యదర్శులుగా గొట్టిపర్తి అంజయ్య గౌడ్, వంగ జ్ఞానేశ్వర్ గౌడ్, దొమ్మాటి అనిల్ గౌడ్, ముంజ భాస్కర్ గౌడ్, కార్యనిర్వాహణ సభ్యులుగా నాయిని మల్లేశం గౌడ్, గోనేపల్లి వెంకటేశం గౌడ్, కోలా సంపత్ గౌడ్, ఉత్కం మల్లయ్య గౌడ్, సుదగోని రాములు గౌడ్, కార్యవర్గ సభ్యులుగా సుదగోని నారాయణ గౌడ్, సారా శంకర్ గౌడ్, కొమిరె లక్ష్మణ్ గౌడ్, పొన్నం రమేష్ గౌడ్, బత్తిని సత్తయ్య గౌడ్, ఆఫీస్ ఇంచార్జులుగా రంగు రజిని గౌడ్, పిల్లి లచ్చయ్య గౌడ్ లను జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుల అనుమతితో నియమించడమైనదని తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు ఉంటారని మండల అధ్యక్షులు గజ్జెల రాజశేఖర్ గౌడ్ తెలిపారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ముధోల్:జూలై8(తెలంగాణ పత్రిక)

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిల్లల వైద్య నిపుణులు దయానంద్ రెడ్డి అన్నారు. బుధవారం ముధోల్ మండల కేంద్రంలోని రబింద్ర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి వివరించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మురికి గుంటలు దోమల పెరుగుదలకు నివాసాలని, వాటిని పరిసరాల్లో లేకుండా చూసుకోవాలని, పూలకుండీలు, కూలర్లలో నీటిని ఎప్పటికప్పుడు మార్చాలని, దోమల ద్వారా కలిగే డెంగ్యూ చాలా ప్రమాదకరమని, ఇది



రక్తపలకికలు తగ్గేలా చేసి, మనిషి మరణానికి దారితీస్తుందని తెలిపారు. వ్యాధులు రాకముందే జాగ్రత్త అవసరమని, భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, శరీరం అంతా కవరయ్యేలా దుస్తులు ధరించాలని, అలాగే ఈగలు పెరగకుండా అరికట్టాలని పరిసరాలో బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ బయట లభించే ఆహార పదార్థలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ దయానంద్ కు పాఠశాల యజమాన్యం సన్మానించింది. ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ రాజేందర్ , డైరెక్టర్ పోతన్న యాదవ్, భీమ్ రావు దేశాయ్, ఆర్ఎంపీ డాక్టర్ మండల అధ్యక్షులు నర్సింలు, వైద్యలు కృష్ణ,సాయి బాబా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జారే, వై.ఎస్.ఆర్ పుట్టినరోజు వేడుకలు







**-యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, ఉత్సాహంగా పాల్గొన్న జారే అభిమానులు**

తెలంగాణ పత్రిక దమ్మపేట, జులై 08

దమ్మపేట మండల కేంద్రంలో వైయస్సార్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మరియు అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత వైయస్ఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, కేక్ కట్ చేసిన అభిమానులు తదనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పుట్టినరోజు పురస్కరించుకొని మరొక కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ జై జారే జై జై జారే,హ్యాపీ బర్త్ డే టూ జారే, జారే నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కలిసి రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా క్యాబినెట్ మంత్రులకు కృతజ్ఞత తెలుపుతూ రైతులు, కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులు జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్, రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, తుమ్మల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే జారే పుట్టినరోజు సందర్భంగా స్థానిక వినాయక ఫంక్షన్ హాల్ లో యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరం ను కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోదిలి జ్యోతి, చీకటి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, నాయకులు చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, పర్వతనేని ప్రసాద్, పగడాల రాంబాబు, అత్తులూరి వెంకట రామారావు తదితరులు ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 30 మంది పైగా పాల్గొన్నారు. రక్తదాన శిబిరం నిర్వహించి స్వచ్ఛందంగా రక్తం సేకరించి అత్యవసర సమయాల్లో ప్రజలకు ఉచితంగా అందేలా చేసే సామాజిక కార్యక్రమం సమాజానికి ఎంతో ఆదర్శమని, ప్రాణాలను కాపాడే గొప్ప మానవతా సేవ అని, ఆరోగ్యవంతులు సంవత్సరానికి కనీసం ఒకసారి రక్తదానం చేయాలని రక్త దాన శిబిరం నిర్వాహకులు తెలియజేశారు. మహిళలు రక్తదానం చేసి రక్తదాన శిబిరం కార్యక్రమం విజయవంతం చేయడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కాకా రమేష్, కొవ్వలి వినోద్ కుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ పగడాల కృష్ణారావు, చిన్నశెట్టి గోపి, కందుల వెంకటేశ్వరరావు, తాళ్ళ శంకర్, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, చక్రాల మల్లేశ్వరరావు, రొయ్యల కుమార్, వనమాల శ్రీనివాసరావు, చిలకా శ్రీను, సర్పంచులు గుజ్జుల శ్రీనివాసరావు, కూరం అర్జునరావు, ఉప సర్పంచ్లు ఆంగోతు శ్రీనివాసరావు, బొల్లికొండ నాగేశ్వరరావు, చింతలపాటి మురళి, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీను, పిట్టల శ్రీనివాసరావు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, గట్ల సర్వేశ్వరరావు, నాగరాజు, వేముల శ్రీను, అన్నవరపు నాగేంద్రరావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అతివేగం ప్రమాదానికి దారి.. తృటిలో తప్పిన ప్రాణాపాయం

**-డివైడర్‌పైకి దూసుకెళ్లిన కారు.. సురక్షితంగా బయటపడిన ముగ్గురు**

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 08 (తెలంగాణ పత్రిక):

మాసాయిపేట మండలంలోని పంజాబ్ ధాబా సమీపంలో జాతీయ రహదారి--44పై బుధవారం కారు ప్రమాదానికి గురైనప్పటికీ, కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. జీఎంఆర్ హైవే పెట్రోలింగ్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు మాసాయిపేట పంజాబ్ ధాబా సమీపానికి చేరుకోగానే అతివేగం, నిర్లక్ష్యంగా టిప్పర్‌ను ఓవర్‌టేక్ చేయడానికి ప్రయత్నించింది. ఈ క్రమంలో డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో కారు డివైడర్‌ను ఢీకొట్టి డివైడర్‌పైకి ఎక్కింది. ప్రమాద సమయంలో కారులో డ్రైవర్



రాజుతో పాటు ముందు సీటులో ధామోదర్, వెనుక సీటులో ప్రేమలత ప్రయాణిస్తున్నారు. ప్రమాదం తీవ్రంగా కనిపించినప్పటికీ అదృష్టవశాత్తూ ముగ్గురికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో స్థానికులు, హైవే సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. వీరు ఫిషరీస్ శాఖకు చెందిన ఉద్యోగులుగా తెలిసింది. ప్రమాదం



అనంతరం హైవే పెట్రోలింగ్ సిబ్బంది, పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం వారిని మరో వాహనంలో చేగుంట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఘటనపై చేగుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# నీలోజిపల్లిలో ఘనంగా దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 08, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి గారి 77వ జయంతి సందర్భంగా వైఎస్సార్ అభిమానులు ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేస్తూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, నిరుపేదల సంక్షేమం కోసం అనేక ప్రజాహిత పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ప్రజాసేవ, సంక్షేమ పాలన, నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకత్వం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి, వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కదుదుల



నాగరాజ్ రెడ్డి, ఎర్ర నాగరాజు, పెంతల హరీష్, కుస రాజు, గూడ నవీన్, ఆవుల మహర్షి తదితర వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



ముధోల్:08జూలై (తెలంగాణ పత్రిక)

మండలంలోని రువ్వి గ్రామ సర్పంచ్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బుధవారం మాజీ ఎమ్మెల్యే గడ్డి గారి విట్టల్ రెడ్డి సర్పంచి మృతి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కష్ట సమయంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా ను కల్పించారు. ఈయన వెంట మాజీ జెడ్పిటిసి సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, నాయకులు గౌతమ్ కాంతారావు, కిష్టయ్య, గంగాధర్ లక్ష్మణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం మండల అధ్యక్షుడిగా ఎలిజాల రమేష్ ఎన్నిక

మాడ్గులపల్లి//నల్గొండ//జులై 8:(తెలంగాణ పత్రిక):-



తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం అధ్యక్షుడిగా మాడ్గులపల్లి మండల బొమ్మకల్ గ్రామ పంచాయతీ 7వ వార్డు మెంబర్ ఎలిజాల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్స్ ఫోరం నల్లగొండ జిల్లా ఇంఛార్జి నారాబత్తుల అనంత చారి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా ఫోరం కు మరియు జిల్లా ఇంఛార్జి అనంత చారి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వార్డు మెంబర్లకు అందుబాటులో ఉండి పని చేస్తానని తెలిపారు. అధికారులకు వార్డు మెంబర్లకు సమన్వయకర్తగా పనిచేస్తాం అని చెప్పారు. వార్డు మెంబర్లకే కానీ ప్రజలకే కానీ ఎలాంటి సమస్యలు ఉన్న అందుబాటులో ఉండి వారికి తన వంతు సహాయాన్ని అందిస్తానని వారు అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

**-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆదేశించారు.**

కామారెడ్డి ,జూలై 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ గాంధారి మండలం గ్రామములలో బుధవారం ఇందిర మ్మ ఇళ్లను కామారెడ్డి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో (45) ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా (14) గ్రామములకు ప్రతికలొచ్చాయి మరియు (19) గృహములు పూర్తి అయినవి. త్వరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా ఇసుక, మురం మరియు ఇటుకలు వీలైనంత కోటా లేకుండా లబ్ధిదారులకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పి.డి. విజయ్ పాల్ రెడ్డి, ఆర్డీవో ఎల్లారెడ్డి, ఎంపీడీవో తహసీల్దార్, హౌసింగ్ డి ఈ, ఏయి మండల స్థాయి అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## కె.పి రాజారెడ్డి జనసేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో డెస్క్ బెంచీల పంపిణీ

కామారెడ్డి, జులై 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిపట్టణంలోని మండల పరిషత్ పాఠశాలలకు కె.పి రాజారెడ్డి జన సేవా ట్రస్ట్ డ్యుయల్ డెస్క్ బెంచీల పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ కామారెడ్డి శాసనసభ్యులు శ్రీ కాటిపల్లి వెంకటరమణరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తన తండ్రి గారి పేరు పైన ఉన్నటువంటి కె.పి రాజారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు డ్యూయల్ దేస్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నేడు కామారెడ్డి పట్టణంలోని బీడీ వర్కర్స్ కాలని, డ్రైవర్స్ కాలని, అడ్లూర్ రాజ కాలని, అడ్లూర్ మండల పరిషత్ పాఠశాలలకు డ్యుయల్ డెస్క్ బెంచీలు అందజేయటం జరిగింది అని, గత విద్యాసంవత్సరం ముగింపు లో నియోజకవర్గంలోని అన్ని హై స్కూల్ లకు విద్యార్థులకు సరిపడా దాదాపు 6 వేల డ్యుయల్ డెస్క్ లు ఇవ్వడం జరిగింది అని, నూతన విద్య సంవత్సరం ప్రారంభం అయిన తరువాత గత 20 రోజుల నుండి నియోజకవర్గం లోని ప్రాథమిక పాఠశాలలకు దాదాపు 8 వేల డ్యూయల్ డెస్క్ లు అందజేస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థి గౌరవంగా చదవాలి అనే ఉద్దేశంతో మొదట డ్యూయల్ డెస్క్ బెంచీలు తన సొంత ఖర్చుతో ఇస్తున్నారని అన్నారు.

## 23 సార్లు రక్తదానం చేసిన షేక్ అలీముద్దీన్‌కు యువచైతన్య దీపం ఫౌండేషన్ ఘన సన్మానం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 08, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీకి చెందిన సామాజిక సేవకుడు షేక్ అలీముద్దీన్ 23 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసి పలువురి ప్రాణాలను కాపాడడంలో విశేష సేవలు అందించారు. ఆపదలో ఉన్న రోగులకు సకాలంలో రక్తం అందిస్తూ మానవతా దృక్పథాన్ని చాటుకుంటున్న ఆయన సేవలను గుర్తించి యువచైతన్య దీపం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యువచైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపకులు శేఖర్ సేనాపతి ఆశ్రమ కార్యాలయానికి షేక్ అలీముద్దీన్‌ను ఆహ్వానించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఫౌండేషన్ సభ్యత్వ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ సేనాపతి మాట్లాడుతూ, రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమైన గొప్ప సేవ అని అన్నారు. యువత సమాజంలో సేవాభావాన్ని పెంపొందించుకుని, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. సమాజంలో ఐక్యత, మానవతా విలువలు, సేవా దృక్పథం పెంపొందించే కార్యక్రమాల్లో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. 23 సార్లు రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన షేక్ అలీముద్దీన్ సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని ఆయన కొనియాడారు.

## రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

-జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్



ముధోల్: 08జూలై(తెలంగాణ పత్రిక)

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ముధోల్ లో రైతు భరోసా సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాన్ని చేసి రైతులు హర్షం వ్యక్తం చేశారు. దీంతో పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అన్నదాతలకు రైతు భరోసా పథకం కింద ఎకరానికి రెండు పంటలకు రూ. 12వేలను రైతు ఖాతాలో జమ చేసిందన్నారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా ఆదుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి పనులకు పెద్ద పేట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ షబానా ఏజాజోద్దీన్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, సంజు, విశ్వంబర్, మగ్దమ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడిని అరికట్టాలి

-నిబంధనలు పాటించని హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాల్ని
-సిపిఎం పట్టణ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్న్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 08, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడి అరికట్టి నిబంధనలు పాటించని హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని బుధవారం రోజున జిల్లా వైద్యాధికారి గారికి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్స్ రోజురోజుకు విచ్చలవిడిగా మెడికల్ మాఫియాకు తెర రేపుతున్నాయని నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వచ్చిన పేషెంట్లకు అడ్డగోలుగా బిల్లులు వేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు జిల్లాలో కనీస నిబంధనలు పాటించకుండా అనుమతులు లేకుండా అనేకమైనటువంటి హాస్పిటల్స్ చలామణిలో ఉంటున్నాయని అన్నారు అలాగేహాస్పిటల్ కి వెళితే అవసరం లేకుండా గాని టెస్టుల పేరుతో మెడిసిన్ పేరుతో డబ్బులు దండుకుంటున్నారని అన్నారు చాలా హాస్పిటల్స్ అనుమతులు లేకుండా ఉన్నాయని అర్హత లేని డాక్టర్లతో కొన్ని హాస్పిటల్స్ వైద్యం చేయిస్తున్నారని అన్నారు ఎన్ని సార్లు ఉన్నతాధికారులకు చెప్పిన తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తూ ఉన్నారని చాలా హాస్పిటల్స్ లో పార్కింగ్ సౌకర్యం కూడా లేదని ఫైర్ సేఫ్టీ లేదని నోటీసు బోర్డులో ధరల పట్టికలు పెట్టాలని అన్నారు జిల్లాలో అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ పై ప్రత్యక్ష దాడికి దిగుతామని హెచ్చరించారు వెంటనే జిల్లా వైద్యాధికారులు స్పందించి ప్రతి ఒక్క ప్రైవేటు హాస్పిటల్ ను తనిఖీ చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి నాయకులు బత్తుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా

-సురేష్ నాయక్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం, అన్నదానం, ఉచిత మందుల పంపిణీ

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జులై 08, (తెలంగాణ పత్రిక)





శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్‌లో సురేష్ నాయక్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత ఆరోగ్య శిబిరం, అన్నదానం, ఉచిత మందుల పంపిణీ, కేక్ కటింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ ఎం. రఘునాథ్ యాదవ్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, శేరిలింగంపల్లి నియోజకవర్గ సమన్వయకర్త రఘునందన్ రెడ్డి, నియోజకవర్గ, డివిజన్ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలను స్మరించుకున్నారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కొనియాడారు. సామాజిక సేవే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవలందించిన సురేష్ నాయక్ సేవా స్ఫూర్తిని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అదే సేవా దృక్పథంతో ఆరోగ్య శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, ఉచిత మందుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ తన సోదరుడి ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేశ్ డి.ను నాయకులు అభినందించారు. ప్రజా సేవకు అంకితభావంతో సామాజిక కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని నాగేశ్ డి. ఈ సందర్భంగా తెలిపారు..

## గ్రామాలలో బెల్ట్ షాపులు మూసివేయాలి

-గ్రామ సభల ద్వారా తీర్మానం చేసి బెల్ట్ షాపులు పూర్తిగా మూసివేయాలి
-అమ్మినవారికి 20,వేల రూపాయలు జరిమానా విధించాలి
-మండల సిపిఎం పార్టీ డిమాండ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 08, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల రత్నంపేట గ్రామంలో సిపిఎం పార్టీ పక్షాన గ్రామాల్లో బెల్ట్ షాపులు మూసివేయాలని గౌరవ పాలకవర్గానికి, గ్రామపంచాయతీ కార్యదర్శి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈరోజు గ్రామాల్లో చూసుకుంటే ఇష్టానుసారంగా బెల్టు షాపులు నడపడం వల్ల గ్రామాల్లో ఉన్న యువత మద్యానికి బానిసై, పక్కదారి పడుతున్నారు. అలాగే గ్రామాల్లో అశాంతి, గొడవలకు ప్రేరేపించే విధంగా మద్యం భూతం కారణమవుతుంది. గ్రామంలో పూర్తిగా అశాంతి వాతావరణం నెలకొనే పరిస్థితులు ఏర్పడ్డాయి కాబట్టి ముఖ్యంగా గ్రామపంచాయతీ పాలకవర్గాలే గ్రామసభల ద్వారా తీర్మానాలు చేసి అమ్మిన వారికి జరిమానా విధించే విధంగా గట్టి చర్యలు తీసుకోవాలని, అలాగే ఆబ్కారీ డిపార్ట్మెంట్, మరియు పోలీస్ శాఖ మూసి వేసే విధంగా గట్టి చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ పక్షాన గ్రామ ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, రత్నంపేట గ్రామస్తులు, గోల్కొండ దేవయ్య, అత్తెన ఎర్రయ్య, ఎలాగూ ర్తి మల్లయ్య, ఇటిక్యాల వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన

-ఎస్సై శ్రీనివాస్ గౌడ్

పాపన్నపేట,,జూలై 08:(తెలంగాణ పత్రిక):





మండల కేంద్రమైన పాపన్నపేటలో బుధవారం రోజు పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజలు,వ్యాపారస్తులు యువతకు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని,ప్రతి ఒక్కరూ డిజిటల్ లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నకిలీ లింకులు క్యూఆర్ కోడ్‌లు:పార్ట్ టైమ్ ఉద్యోగాలు,లాటరీలు,తక్కువ ధరకే వస్తువులు వస్తాయంటూ మొబైల్ ఫోన్లకు వచ్చే నకిలీ లింకులను క్లిక్ చేయవద్దని, గుర్తుతెలియని వ్యక్తులు పంపే క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయవద్దని చౌరస్తాలోని వ్యాపారులను హెచ్చరించారు. ఓటీపీలు,పిన్ నంబర్ల గోప్యత: బ్యాంకు అధికారులు లేదా ప్రభుత్వ సిబ్బంది పేరుతో ఫోన్లు చేసి అడిగినప్పటికీ.. మీ ఆధార్ నంబర్,బ్యాంక్ ఖాతా వివరాలు,ఓటీపీ లేదా యూపీఐ పిన్ నంబర్లను ఎవరికీ చెప్పకూడదని స్పష్టం చేశారు. లోన్ యాప్‌ల ఉచ్చు: సామాజిక మాధ్యమాలలో తక్కువ వడ్డీకే సులభంగా రుణాలు ఇస్తామనే నకిలీ లోన్ యాప్‌లను నమ్మి డౌన్‌లోడ్ చేసుకోవద్దని,వాటికి మీ ఫోన్ గ్యాలరీ,కాంటాక్ట్ లిస్ట్ అనుమతులు ఇవ్వకూడదని తెలిపారు. సోషల్ మీడియాలో అపరిచితులు: ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల్లో తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించవద్దని,వ్యక్తిగత ఫోటోలను షేర్ చేసి ఇబ్బందుల్లో పడవద్దని యువతకు హితవు పలికారు. మహిళల రక్షణకు 'టీ–సేఫ్': మహిళలు,విద్యార్థినుల భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'టీ–సేఫ్' అప్లికేషన్‌ను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేయండి:ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే,ఆలస్యం చేయకుండా మొదటి 24 గంటల (గోల్డెన్ అవర్) లోపు 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్‌కు కాల్ చేయాలని ఎస్సై సూచించారు. వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా పోగొట్టుకున్న డబ్బును నిందితుల ఖాతాల్లో హోల్డ్ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. బాధితులు నేరుగా ఝఝఝ.ఎఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ పోర్టల్‌లో లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో,లేదంటే డయల్ 100 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,స్థానిక వ్యాపారులు, యువకులు,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## జిఆర్ఎం, ఎంఆర్ఎం మాడ్యూళ్ల వినియోగంపై జిల్లా పోలీసు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం








-ప్రజల వినతులను సత్వరమే పరిష్కరించి బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చాలి.
-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 8

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల సైబర్ వారియర్స్, స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు జిఆర్ఎం, ఎంఆర్ఎం సంబంధించి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో గ్రీవెన్స్ రెడ్రెస్సల్ మాడ్యూల్ (జిఆర్ఎం), మనీ రెస్టోరేషన్ మాడ్యూల్ (ఎంఆర్ఎం)ల వినియోగం, అమలు విధానం, ప్రజ ప్రయోజనాలపై సమగ్ర అవగాహన కల్పించారు. సైబర్ నేరాల్లో ప్రమేయం లేకపోయినా దర్యాప్తు ప్రక్రియలో బ్యాంకు ఖాతాలు లేదా నగదు ఫ్రీజ్ అయిన పౌరులు జిఆర్ఎం ద్వారా తమ వినతులను సంబంధిత బ్యాంకులకు సమర్పించుకోవచ్చని, సంబంధిత అధికారులు పరిశీలించి నిబంధనల మేరకు అర్హులైన వారి బ్యాంకు ఖాతాలను డీ–ఫ్రీజ్ చేయడం లేదా ఫ్రీజ్ అయిన నగదును విడుదల చేసే చర్యలు చేపడతారని వివరించారు. అలాగే సైబర్ మోసాలకు గురైన బాధితులకు కోల్పోయిన నగదును త్వరితగతిన పునరుద్ధరించేందుకు ఎంఆర్ఎం మాడ్యూల్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రూ. 50,000 లోపు అర్హత కలిగిన ఫ్రీజ్ అయిన మొత్తాన్ని కోర్టు ఉత్తర్వులు లేకుండానే, నిబంధనల ప్రకారం పరిశీలన అనంతరం బాధితులకు తిరిగి అందించే అవకాశం ఈ విధానంలో ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల సైబర్ వారియర్స్ జిఆర్ఎం, ఎంఆర్ఎం మాడ్యూళ్లను సమర్థవంతంగా వినియోగించి ప్రజల వినతులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. బ్యాంకులు, దర్యాప్తు అధికారులతో సమన్వయం పెంచి సైబర్ నేరాల బాధితులకు వేగంగా న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో సైబర్ సెల్ సీఐ జితేందర్, పోలీసు అధికారులు, సైబర్ వారియర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు

-గుంతల రోడ్లకు మోక్షం.. క్షేత్రస్థాయిలో పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో పట్టణాభివృద్ధి
-అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 08, తెలంగాణ పత్రిక





వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో రహదారుల మరమ్మతు పనులను వేగవంతం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలతో గుంతలమయంగా మారిన పలు వార్డుల రహదారులపై బుధవారం మొరం వేసే పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యతను పరిశీలిస్తూ, వాహనదారులు, పాదచారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, వర్షాకాలంలో రహదారులపై నీరు నిల్వ ఉండటం, గుంతలు ఏర్పడటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ముందస్తుగా మరమ్మతు పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అలాగే ప్రభుత్వం విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో రహదారులు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం, తాగునీటి వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేసి వేములవాడను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

-డీఎంహెచ్‌వో డాక్టర్ జి. ఎం. ఏంజెలా అల్ఫ్రేడ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 08, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లాలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 13న 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల అర్హులైన సుమారు 1,33,695 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. ఎం. ఏంజెలా అల్ఫ్రేడ్ తెలిపారు. ఆ రోజు మాత్రలు తీసుకోలేని వారికి జూలై 20న నిర్వహించే మాప్-అప్ డే సందర్భంగా మరోసారి మాత్రలు అందజేయనున్నట్లు ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల ద్వారా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 1 నుంచి 2 సంవత్సరాల పిల్లలకు అర మాత్ర, 2 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల వారికి ఒక మాత్ర అందజేస్తామని చెప్పారు. ఆల్బెండజోల్ మాత్రలు పూర్తిగా సురక్షితమైనవని, వీటి వల్ల ఎలాంటి హానికరమైన దుష్ప్రభావాలు ఉండవని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ మాత్రలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాశాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ప్రతి అర్హత గల చిన్నారికి ఆల్బెండజోల్ మాత్రలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నులిపురుగుల సంక్రమణ వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, బలహీనత, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని డీఎంహెచ్‌వో పేర్కొన్నారు. నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ముఖ్యంగా చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, గోళ్లు కత్తిరించుకోవడం, పరిశుభ్రమైన తాగునీటిని వినియోగించడం, ఆహారాన్ని మూతపెట్టి ఉంచడం, పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగి తినడం, పాదరక్షలు ధరించడం, బహిరంగ మలవిసర్జనకు బదులుగా మరుగుదొడ్లను వినియోగించడం వంటి పరిశుభ్రత చర్యలను తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు.

# తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

-పెండింగ్ లో ఉన్న 11వేల కోట్ల స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబుర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి
-కామారెడ్డిలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
-జూలై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

కామారెడ్డి, జూలై 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు జూలై 10న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు నిర్వహించిన విద్యార్థుల నిరసన ప్రదర్శన వేలాది మందితో విజయవంతంగా జరిగింది. విద్యార్థులతో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి జి సురేష్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్, ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కార్యదర్శి జబ్బార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శివ ప్రసాద్ , బి వి ఎం రాష్ట్ర కార్యదర్శి విటల్, ఏ ఐ పి ఎస్ యు గోపాల్ లు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీయ విద్యా విధానం పేరుతో విద్యను కార్పొరేటీకరణ, కాషాయీకరణ దిశగా నడిపిస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు నిధులు తగ్గించడం, విద్యా రంగాన్ని ప్రైవేటీకరణ చేయడం, ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలను నిర్లక్ష్యం చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యారంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అధ్యాపకుల కొరత, మౌలిక వసతుల లేమి, ఖాళీ పోస్టుల భర్తీ లేకపోవడం, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదలలో జాప్యం, హాస్టళ్లలో సరైన సౌకర్యాల లేమి, మెస్ ఛార్జీల పెంపు చేయకపోవడం వంటి సమస్యలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల కుదింపు, విలీన నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలి.ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను కొనసాగించాలి. అవసరమైన చోట కొత్త పాఠశాలలు ప్రారంభించి, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమ ఫీజులు వసూలు చేయడం, పుస్తకాలు, యూనిఫాంలు, షూస్, టైలు, బెల్టు తదితర వస్తువులను పాఠశాలలే మార్కెట్లు అన్నట్లుగా విక్రయించడం ద్వారా తల్లిదండ్రులను దోచుకుంటున్నా ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా రంగ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను నిలిపివేయాలనీ, ప్రభుత్వ విద్యాసంస్థలకు తగిన నిధులు కేటాయించి బలోపేతం చేయాలనీ, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అన్ని ఖాళీ అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ, అక్రమ ఫీజులు, బలవంతపు పుస్తకాలు,యూనిఫాంల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలనీ, హాస్టళ్లు, మెస్, తాగునీరు, పరిశుభ్రత తదితర మౌలిక సౌకర్యాలను మెరుగుపరచాలనీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగాల భర్తీని వేగవంతం చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం జూలై 10న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాస్వామ్యవాదులు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులుమణికంఠ, నితిన్, అనిల్, సాయినాథ్, శివ, సాయి ప్రకాష్, పిడిఎస్యు నాయకులు శ్రీకాంత్, కృష్ణ, శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సంపత్, బివిఎం నాయకులు అర్బజ్, బుల్లెట్, ఏఐఎఫ్డిఎస్ నాయకులు ఫయాజ్ వేలాదిమంది విద్యార్థులు పాల్గొన్నారు.

# 20 లోపు ఎనిమరేషన్ ఫారములు అప్పగించాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి ,జూలై 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాగాంధారి మండలంలో సర్ ప్రక్రియను కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20లోపు ఎన్యుమరేషన్ ఫారములు సమర్పించాలని ప్రజలకు విజ్ఞప్తి గాంధారి మండలంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం పర్యటించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ - సర్(ఎస్ఐఆర్) ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్యుమరేషన్ పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో పేర్లు కొనసాగేందుకు ప్రజలందరూ ఈ నెల 20లోపు ఎన్యుమరేషన్ ఫారములను తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. అర్హులైన ఒక్కరు కూడా జాబితా నుండి వదిలిపోకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. గ్రామాల్లో అవగాహన కల్పించి, ప్రజల నుండి ఫారములు సేకరించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సర్వే నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఆర్డీవో ప్రభాకర్, డి ఆర్ డి ఓకామారెడ్డి దామోదర్ రెడ్డి, డీఈవో కామారెడ్డి మల్లికార్జున్, , హౌసింగ్ డిఈయెల్లారెడ్డి, ఎమ్మార్వో ఎంపీడీవోగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఫరీద్‌పేటలో ఉద్రిక్తత: సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి, జీడిపల్లి లత దిష్టిబొమ్మ దహనం

-పంచాయతీ కార్యాలయం గ్రామస్తులు వార్డు సభ్యులు నిరసన
-సర్పంచ్ పదవిలో మరో రూ. 11 లక్షల భారీ స్కామ్!బి
-డీజిల్, జేసీబీ, శానిటేషన్ బిల్లుల ఫోర్జరీ





కామారెడ్డి, జూలై 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్‌పేట్ గ్రామంలో ఒకే పనికి రెండుసార్లు బిల్లులు డ్రా చేసి రూ. 4,05,036/- ల ప్రజాధనాన్ని లూటీ చేసినట్లు జిల్లా కలెక్టర్ విచారణలో అధికారికంగా నిరూపితం కావడంతో గ్రామంలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంట్రాక్టర్ జీడిపల్లి లత నిధుల దుర్వినియోగంపై అధికారులు షోకాజ్ నోటీసులు కలెక్టర్ నుండి ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ అవినీతి భాగోతంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈరోజు ఫరీద్‌పేట్ గ్రామ ప్రజలు మరియు వార్డు సభ్యులు రమాదేవి, జ్యోతి, ప్రత్యూష, నర్సింహులు, వెంకట్ పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. అవినీతికి ప్రధాన సూత్రధారులైన సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి, ఆయన భార్య అయిన కాంట్రాక్టర్ జీడిపల్లి లత ల దిష్టిబొమ్మను గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు దహనం చేశారు. ప్రజాధనాన్ని నిలువునా ముంచిన ఇలాంటి అవినీతి సర్పంచ్ మాకు వద్దంటూ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల సర్పంచ్ పదవిలోకి వచ్చిన తర్వాత ఏకంగా రూ. 11 లక్షల నిధులను అక్రమంగా విత్‌డ్రా చేశారని వార్డు సభ్యులు ఆరోపించారు. సర్పంచ్ జీడిపల్లినరసింహారెడ్డి చేసిన ఫోర్జరీ అక్రమాలను, వార్డు సభ్యులు రమాదేవి, జ్యోతి, ప్రత్యూష, నర్సింహులు, వెంకట్ విలేకరులకు వివరించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ నాయకులు



ఖమ్మం జిల్లా ప్రతినిధి: జులై 9 తెలంగాణ పత్రిక

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో అనంత వెంకటేశ్వర్లు, కళావతి దంపతుల మనవాళ్లు నవనిత్ రామ్, నవదీప్ రామ్ తొలి పుట్టినరోజు వేడుక కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జి ఆర్ జె సి కృష్ణ, నియోజకవర్గ నాయకురాలు మనీషా లక్ష్మీ మదన్ లాల్ మాట్లాడుతూ, చిరంజీవులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆరోగ్యంగా ఎదిగి ఉన్నతంగా మంచి పౌరులుగా రాణించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, కౌన్సిలర్లు చిలకా కోటయ్య, మాదినేని సునీత, బిఆర్ఎస్ మండల పట్టణ మాజీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, పెరుమాల కృష్ణమూర్తి,మాదినేని దుర్గాప్రసాద్ ,అప్పం సురేష్, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, కామినేని శ్రీనివాసరావు,మిట్టపల్లి కిరణ్ ,నూకల ప్రసాద్, తిరుపతి శ్రీను, ఏదునూరి శ్రీను, మేదరమెట్ల శ్రీనివాసరావు ,నూకల వాసు ,తన్నీరు కిషోర్ , ఆదూరి ప్రేమ్ ,వజినేపల్లి చక్రవర్తి, కొల్లా రాంబాబు, కట్టా నాగేశ్వరరావు ,ఏలూరు నరసింహారావు, వేముల శివ, జడల కళ్యాణ్ ,రావూరి సురేష్, సింగవరపు నరేష్, కొమ్ము సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అంతక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



పాపన్నపేట, జూలై 08:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలం పాత లింగాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, చికోడ్ పిఎసిఎస్ చైర్మన్ సిద్ధం శెట్టి దత్తు తండ్రి సంగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి బుధవారం పాత లింగాయపల్లి గ్రామానికి చేరుకొని సంగయ్య అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దత్తు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వీరి వెంట పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కొత్తపల్లి జగన్, పాపన్నపేట పిఎసిఎస్ చైర్మన్ మల్లేశం, రామతీర్థం సర్పంచ్ సాయిరెడ్డి, మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్, నవీన్ గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సొంగ దుర్గయ్య, వెంకటేశం, బాబా గౌడ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులున్నారు.

## నెల రోజులైనా కానరాని వాన.. సూపర్ ఎల్‌నినో కోరలు చాచిందా..? తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే దాహం దాహం

తెలుగు రాష్ట్రాలను వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా కలవరపెడుతున్నాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై వారాలు గడిచినా ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి నారుమళ్లు ముదిరిపోతుండగా, పత్తి, మొక్కజొన్న, మిరప వంటి పంటలు మొలకెత్తక మట్టిలోనే మాడిపోతున్నాయి. జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గిపోవడం, భూగర్భ జలాలు అడుగంటడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తున్నాయి



# మహిళలకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త..

## కొత్త కార్యక్రమానికి శ్రీకారం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మహిళా సంఘాలకు ఫెర్టిలైజర్ లైసెన్సులు అందించనుంది. గ్రామాల్లోని మహిళలను ఎంపిక చేసి ఎరువులు సరఫరా చేసే బాధ్యతలను అప్పగించనుంది. ఈ కార్యక్రమం అమలు కోసం ప్రణాళికలు రచిస్తోంది తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మహిళా సంఘాలకు ఎరువుల పంపిణీ బాధ్యతలను అప్పగించనుంది. రైతులకు ఎరువులు సరఫరా చేసే బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించనుంది. ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో చురుగ్గా ఉన్న మహిళా సంఘాలను గుర్తించనుంది. వీరికి ఫెర్టిలైజర్ లైసెన్సులు అందించనుంది. రాష్ట్రంలో దాదాపు 4.67 లక్షల మహిళా సంఘాలు ఉన్నాయి. వీరిలో కొంతమందిని ఎంపిక చేసిన లైసెన్స్ అందించనున్నారు. అలాగే వీరికి యూరియా యాప్ వినియోగంపై ట్రైనింగ్ కూడా ఇవ్వనున్నారు. మహిళా సంఘాల కోసం 8,126 సొంత భవనాలను నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ కేంద్రాల్లోనే ఎరువులు నిల్వ చేసుకునేలా ఏర్పాట్లు



చేయనున్నారు.రాష్ట్రంలో ప్రతీ ఏటా 40 లక్షల టన్నుల ఎరువులు రైతులకు సరఫరా అవుతున్నాయి. వ్యవసాయ సహకార సంఘాలతో పాటు ప్రైవేట్ ఎరువు దుకాణాల ద్వారా రైతులు తీసుకుంటున్నారు. మహిళా సంఘాలకు ఈ బాధ్యతలను అప్పగించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. దీని వల్ల రైతులు తమ గ్రామంలోనే ఎరువులు కొనుగోలు చేయవచ్చు. ఇందుకోసం పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఒక్కో గ్రామంలో 5 నుంచి 10 వరకు మహిళా సంఘాలు ఉన్నాయి. వీరిలో ఆసక్తిగల సంఘాలను అధికారులు ఎంపిక చేయనున్నారు. వీరికి ఎరువులను విక్రయించే బాధ్యతలను అప్పగించనున్నారు. దీని వల్ల రైతులతో పాటు మహిళా సంఘాలకు కూడా ప్రయోజనం చేకూరనుంది. ఈ కార్యక్రమం అమలు కోసం ఇప్పటికే వ్యవసాయశాఖ అధికారులతో పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు సమావేశమయ్యారు. మొదటి విడతలో ప్రయోగాత్మకంగా కొన్ని జిల్లాల్లో అమలు చేశారు. అనంతరం అక్కడ వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను బట్టి అన్ని జిల్లాల్లో అమలు చేస్తారు ప్పటికే ప్రభుత్వం రైతు వేదికల ద్వారా విత్తనాలను సరఫరా చేసే కార్యక్రమం చేపట్టింది. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు అధికారులు ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమం ప్రారంభించారచు. అయితే పలు రైతు వేదికల్లో సరైన సౌకర్యాలు లేకపోవడంతో పాటు విత్తనాలను భద్రపర్చేందుకు గిడ్డంగులు లేవు. దీంతో విత్తనాల పంపిణీ కోసం ప్రత్యామ్నాయ మార్గాలను ప్రభుత్వం ఆన్వేషిస్తోంది.

## ధరణి అక్రమాలపై సిట్ దర్యాప్తు.. 2020 నుంచి భూ లావాదేవీలన్నీ పరిశీలన

ధరణి అక్రమాలపై ఇప్పటివరకు జరిగిన విచారణ వివరాలను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అధికారులు సమర్పించినట్లు సమాచారం. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూడా ఈ అంశంపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం.ధరణి పోర్టల్ ద్వారా జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భూ అక్రమాలపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే పలు జిల్లాల్లో వెలుగుచూసిన భూ యాజమాన్య మార్పులు, ప్రభుత్వ భూముల అక్రమ బదిలీలు, సాంకేతిక లోపాల దుర్వినియోగం వంటి అంశాలపై మరింత లోతైన విచారణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. సిట్‌లో రెవెన్యూ, పోలీస్, సైబర్ క్రైమ్, ఐటీ శాఖలకు చెందిన అనుభవజ్ఞులైన సీనియర్ అధికారులకు చోటు కల్పించనున్నట్లు తెలుస్తోంది. సాంకేతికంగా జరిగిన మార్పులను గుర్తించడంతో పాటు, వాటి వెనుక ఉన్న వ్యక్తులు, నెట్‌వర్క్‌ను వెలికితీయడమే ఈ బృందం ప్రధాన లక్ష్యంగా ఉండనుంది. ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన 2020 సంవత్సరం నుంచి జరిగిన అనుమానాస్పద భూ లావాదేవీలను సిట్ పరిశీలించనుంది. మ్యుటేషన్లు, యాజమాన్య హక్కుల మార్పులు, నిషేధిత జాబితాలోని భూముల బదిలీలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జరిగిన మార్పులపై ప్రత్యేక దృష్టి సారించనుంది. సిట్‌కు సంబంధించిన మార్గదర్శకాలు ఒకటి రెండు రోజుల్లో వెలువడే అవకాశం ఉన్నట్లు సమాచారం. రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి సహా పలు జిల్లాల్లో వేలాది ఎకరాల భూముల హక్కులు అనుమానాస్పదంగా మారినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు కూడా అక్రమంగా బదిలీ అయినట్లు ఆరోపణలు ఉన్నాయి. విచారణలో భాగంగా ఇప్పటికే పలు జిల్లాల్లో అనుమానితులను ప్రశ్నిస్తున్న అధికారులు, ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు అక్రమాల లింకులు ఉన్నట్లు గుర్తిస్తున్నట్లు సమాచారం. రెవెన్యూ అధికారులు, ధరణి ఆపరేటర్లు, మాజీ ఆపరేటర్లు, దళారులు, మరికొందరు కీలక వ్యక్తుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఏడాది ప్రారంభంలో యాదాద్రి భువనగిరి, జగిత్యాల జిల్లాల్లో రిజిస్ట్రేషన్ ఫీజుల దారిమళ్లింపు వ్యవహారం వెలుగుచూడగా, సుమారు 4,100 లావాదేవీలను అధికారులు అనుమానాస్పదంగా గుర్తించారు. కొన్ని జిల్లాల్లో భూముల హక్కులు గుట్టుగా మారిన కేసులు కూడా విచారణలో ఉన్నట్లు సమాచారం. ప్రాథమిక విచారణలో బయటపడిన అంశాల ఆధారంగా కొందరు రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ధరణి ఆపరేటర్లపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. అదుపులోకి తీసుకున్న అనుమానితుల నుంచి కీలక సమాచారం లభించడంతో, అక్రమాల వెనుక ఉన్న నెట్‌వర్క్‌పై అధికారులు మరింత దృష్టి పెట్టారు. ధరణి అక్రమాలపై ఇప్పటివరకు జరిగిన విచారణ వివరాలను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అధికారులు సమర్పించినట్లు సమాచారం. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూడా ఈ అంశంపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా, సిద్దిపేట జిల్లా కుక్కునూరుపల్లి తహసీల్దార్ సుజాతను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. భూముల పోర్టల్ నిబంధనలను ఉల్లంఘిస్తూ 56 దస్త్రాలను ఆమోదించడం, అసైన్డ్ భూముల వారసత్వ బదిలీల్లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. ప్రాథమిక విచారణలో సుమారు 448 ఎకరాల భూముల హక్కుల్లో మార్పులు జరిగినట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. సిట్ ఏర్పాటు అనంతరం ధరణి పోర్టల్‌కు సంబంధించిన గత కొన్నేళ్ల భూ లావాదేవీలను సమగ్రంగా పరిశీలించి, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు సమాచారం.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ

-శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలి
-పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించాలి
-ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్న్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 08, తెలంగాణ పత్రిక

జిల్లాలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్, మిషన్ భగీరథ తదితర శాఖలు సమన్వయంతో పక్కా ప్రణాళిక ప్రకారం పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం సీజనల్ వ్యాధుల నియంత్రణ, వైద్య ఆరోగ్య శాఖ సేవలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధులను సమర్థవంతమైన నివారణ చర్యల ద్వారా నియంత్రించవచ్చని తెలిపారు.జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ, వార్డు స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి నీటి నిల్వలు లేకుండా చూడడంతో పాటు ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడైనా జ్వరాల కేసులు నమోదైతే వెంటనే ఫీవర్ సర్వే నిర్వహించి అవసరమైన మందులు, వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని నీటి ట్యాంకులను శుభ్రం చేయడంతో పాటు క్లోరినేషన్‌ను కచ్చితంగా నిర్వహించాలని, ఆర్ఓ ప్లాంట్లను తనిఖీ చేసి నీటి నాణ్యతను పరీక్షించాలని తెలిపారు. నిబంధనలు పాటించని ఆర్ఓ ప్లాంట్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లోని ఆర్ఓ ప్లాంట్లను కూడా తనిఖీ చేసి, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలని



వైద్య అధికారులను ఆదేశించారు.మండల వైద్య అధికారులు అన్ని శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి సీజనల్ వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్వచ్ఛమైన నిల్వ నీటిలోనే డెంగ్యూ దోమలు ఎక్కువగా వృద్ధి చెందుతాయని, దీనిపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు. వర్షాలు కురిసిన మరుసటి రోజు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో డ్రై డే నిర్వహించి, అవసరమైన చోట ఆయిల్ బాల్స్ వేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా యజమానులకు నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు చేరవేయాలి**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణుల నమోదును వంద శాతం పూర్తి చేసి వారికి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు, మందులు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలని చెప్పారు.అన్ని రకాల టీకాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీని వేగవంతం చేయాలని ఆదేశించారు. క్షయవ్యాధి (టీబీ) పరీక్షలను నిరంతరం నిర్వహించి, బాధితులకు మందులు, పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. ఎన్‌సీడీ స్క్రీనింగ్ పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, సీజనల్ వ్యాధుల నేపథ్యంలో అవసరమైన మందులు, వైద్య సామగ్రి అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు.

**ఘన వ్యర్థాల నిర్వహణపై నమూనా ఆవిష్కరణ**

స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ--2026పై అవగాహన కల్పించేందుకు నాలుగు రంగుల చెత్త డబ్బాలతో రూపొందించిన నమూనాను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు.చెత్తను తడి, పొడి, హానికరమైన, ప్రత్యేక వ్యర్థాలుగా వేరు చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించాలని ప్రజలను కోరారు. ఇలా చెత్తను శాస్త్రీయంగా వేరు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాలు, పట్టణాలు మరింత పరిశుభ్రంగా మారుతాయని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.ఎం. ఏంజెలా అల్ఫ్రెడ్, డీసీహెచ్ఎస్ రవీందర్, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖితతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143